


# నిజం చెప్తాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక





సూర్యాపేట | బుధవారం | 23-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 262 | పేజీలు: 4 | వెల: రూ.1/-




## ఖైరతాబాద్ ఆర్టీఏ ఆఫీసులో రామ్ చరణ్ సందడి

ఖైరతాబాద్,అక్టోబర్22,(నిజం చెపుతాం) టాలీవుడ్ అగ్ర కథానాయకుడు, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ ఖైరతాబాద్ ఆర్టీఏ కార్యాలయంలో సందడి చేశారు. తన కొత్త రోల్స్ రాయిస్ కారు రిజిస్ట్రేషన్ కోసం ఆయన ఆర్టీఏ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆర్టీఏ ఆఫీసులో భారీ కోలాహలం నెలకొంది. రామ్ చరణ్ ను దగ్గర్నుంచి చూసేందుకు జనాలు, సిబ్బంది పోటీ పడ్డారు.

# నిజం చెపుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

## రామ్ చరణ్ కు అరుదైన గౌరవం...

హైదరాబాద్,అక్టోబర్22,(నిజం చెపుతాం) మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ తేజ మైనపు బొమ్మను ప్రతిష్ఠాత్మక మేడమ్ టుస్సాడ్స్ మ్యూజియంలో ఏర్పాటు చేయనున్నారు. సింగపూర్ మేడమ్ టుస్సాడ్స్‌లో ప్రముఖుల మైనపు బొమ్మలను ఏర్పాటు చేస్తారు. తాజాగా, మేడమ్ టుస్సాడ్స్ ప్రతినిధులు... రామ్ చరణ్ కొలతలను తీసుకున్నారు.

సూర్యాపేట | బుధవారం | 23-10-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 262 | పేజీలు: 4 | వెల: రూ.1/-





## ఒకే దేశం... ఒకే ఎన్నిక ప్రమాదకరమైనది

- సీపీఎం నేత రాఘవులు కీలక వ్యాఖ్యలు

- జమిలి ఎన్నికలను చాలా పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని వెల్లడి

- అభివృద్ధికి ఎన్నికల కోడ్‌కు ముడి పెట్టవద్దన్న కమ్యూనిస్ట్ నేత

హైదరాబాద,అక్టోబర్22,(నిజం చెపుతాం) వన్ నేషన్ వన్ ఎలక్షన్‌పై సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు విమర్శలు గుప్పించారు. కేంద్రం ఒకే దేశం ఒకే ఎన్నికను తీసుకు రావాలని భావిస్తోందని, కానీ ఇది చాలా ప్రమాదకరమైనదన్నారు. ఒకే దేశం... ఒకే ఎన్నికను దేశంలోని చాలా పార్టీలు వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 'ఒకే దేశం-ఒకే ఎన్నికను వ్యతిరేకించండి' అనే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అభివృద్ధికి ఎన్నికల కోడ్‌కు ముడిపెట్టడం సరికాదన్నారు. ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వాలను రద్దు చేసే హక్కు ప్రజలకే ఉందన్నారు. ఒకే దేశం... ఒకే ఎన్నిక తర్వాత అధ్యక్ష తరహా పాలన వస్తుందన్నారు.



ప్రధానమంత్రి నరేంద్ర మోదీ

## చర్చల ద్వారా ఉద్రిక్తతలను నివారించుకోవచ్చు

- సమస్యలను పరిష్కరించుకోవచ్చని నమ్ముతున్నానని మోదీ
- ఇప్పటివరకు 15 దఫాలుగా జరిగిన సదస్సుతో బ్రిక్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించింది

● శాంతి, సుస్థిరతకు సంపూర్ణంగా మద్దతు

రష్యా,అక్టోబర్22,(నిజం చెపుతాం) ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రస్తుతం రష్యా పర్యటనలో ఉన్నారు. ప్రతిష్ఠాత్మకమైన బ్రిక్స్ అత్యున్నత సమావేశంలో పాల్గొనడానికి ఈ ఉదయమే ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో బయలుదేరి వెళ్లారు.మధ్యాహ్నం కాజన్‌కు చేరుకున్నారు. బ్రిక్స్ సమ్మిట్‌కు ఆతిథ్యాన్ని ఇస్తోంది ఈ నగరమే.బెల్జియం, రష్యా, భారత్, చైనా, దక్షిణాఫ్రికాలకు బ్రిక్స్‌లో సభ్యత్వం ఉంది. ఆయా దేశాల పేర్లల్లో తొలి అక్షరాన్ని తీసుకుని దీనికి ఈ పేరు పెట్టారు. ఇరాన్, ఈజిప్ట్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, ఇథియోపియా, టర్కీ దేశాలు ప్రత్యేక ఆహ్వానితులుగా కొనసాగుతున్నాయి. ఈ సారి ఈ సమావేశానికి రష్యా వేదిక.నేడు ఈ సదస్సు ప్రారంభమైంది. 24వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇది 16వ సమ్మిట్. ప్రధాన సమావేశంలో బుధ, గురు వారాల్లో జరుగుతుంది. బ్రిక్స్ సైడ్ లైట్స్‌లో భాగంగా రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో భేటీ అయ్యారు ప్రధాని మోదీ. హిందీలో ప్రసంగించారు. మూడు నెలల వ్యవధిలో రష్యాలో పర్యటించడం, పుతిన్‌తో భేటీ కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.మూడు నెలల్లో రెండుసార్లు రష్యాకు రావడం తమ రెండు దేశాల మధ్య గల స్నేహాన్ని, సన్నిహిత సంబంధాలకు ఓ ఉదాహరణగా అభివర్ణించారు మోదీ. దశాబ్దాల కాలంగా రష్యా- భారత్ మధ్య దౌత్య, ఆర్థిక, సాంస్కృతిక సంబంధాలు కొనసాగుతూ వస్తోన్నాయని, తన పర్యటనలతో అవి మరింత బలోపేతమౌతాయని వ్యాఖ్యానించారు.ఇప్పటివరకు 15 దఫాలుగా జరిగిన సదస్సుతో బ్రిక్స్‌కు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభించిందని, ఇప్పుడు ఇతర దేశాలు కూడా ఇందులో చేరాలని కోరుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. బ్రిక్స్ సభ్య దేశాలు సమైక్యంగా, పరస్పర సమన్వయంతో సమష్టిగా అభివృద్ధి చెందుతోండటమే దీనికి కారణమని అన్నారు.రష్యా- ఉక్రెయిన్ మధ్య కొనసాగుతున్న యుద్ధాన్ని మోదీ ప్రస్తావించారు. ప్రపంచ వ్యాప్తంగా శాంతి స్థాపన జరగాల్సిన అవసరం ఉందని, దీనికి సంబంధించిన తీర్మానాలను బ్రిక్స్ సదస్సులో ఏకగ్రీవంగా ఆమోదించాల్సిన అవసరం ఉందని అన్నారు. భారత్ శాంతికాముక దేశమని, రష్యా, ఉక్రెయిన్ దేశాధినేతలతో తాను నిరంతరం సంప్రదింపులు జరుపుతూనే ఉన్నానని గుర్తు చేశారు.ఇప్పటికీ రెండు దేశాల మధ్య శాంతియుత వాతావరణంలో చర్చలు జరగాల్సిన అవసరం ఉందని, చర్చల ద్వారా ఉద్రిక్తతలను నివారించుకోవచ్చని, సమస్యలను పరిష్కరించుకోవచ్చని నమ్ముతున్నానని మోదీ పేర్కొన్నారు. శాంతి, సుస్థిరతకు సంపూర్ణంగా మద్దతు ఇస్తున్నామని తేల్చి చెప్పారు.



## కాంగ్రెస్‌లో ఉండలేను

- జీవన్ రెడ్డి అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్య
- కాంగ్రెస్ ప్రభుత్వంలో సొంత కార్యకర్తలకే భరోసా లేదన్న జీవన్ రెడ్డి
- నీ పార్టీకో దండం అంటూ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం

హైదరాబాద,అక్టోబర్22,(నిజం చెపుతాం) తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేత, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి ముఖ్య అనుచరుడు గంగారెడ్డి దారుణ హత్యకు గురైన సంగతి తెలిసిందే. ఈ హత్యను నిరసిస్తూ జీవన్ రెడ్డి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా సొంత ప్రభుత్వంపైనే ఆయన తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కాంగ్రెస్ కార్యకర్తలకే భరోసా లేదని ఆయన అన్నారు. తాను ఎవరికీ భరోసా ఇచ్చే స్థితిలో లేనని చెప్పారు. "నీకో దండం... నీ పార్టీకో దండం" అంటూ విప్ అడ్లూరి లక్ష్మణ్ పై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం జీవన్ రెడ్డికి పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ ఫోన్ చేయగా... తాను కాంగ్రెస్ పార్టీలో ఉండలేనని, పార్టీ కోసం తన నాలుగు దశాబ్దాల కష్టానికి మంచి బహుమతి ఇచ్చారంటూ ఫోన్ కట్ చేశారు.

## మంత్రి కొండా సురేఖపై రూ. 100 కోట్ల పరువు నష్టం దావా: కేటీఆర్

- నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దాడులపై పోరాటం చేస్తానన్న కేటీఆర్
- సోషల్ మీడియా ద్వారా తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని వ్యాఖ్య
- నిరాధార ఆరోపణలకు అడ్డూ అదుపూ లేకుండా పోయాయంటూ ఆగ్రహం



హైదరాబాద్,అక్టోబర్22,(నిజం చెపుతాం) బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనపై నిరాధార ఆరోపణలు, వ్యక్తిగత దాడులు చేసేవారిపై పోరాటం చేస్తానని తెలిపారు. సోషల్ మీడియా ద్వారా తన వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు కేటీఆర్ తాజాగా 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా ఒక పోస్ట్ చేశారు."నా పాత్రపై వ్యక్తిగత దాడులు, నిరాధార ఆరోపణలు చేసేవారిపై తప్పకుండా పోరాటం చేస్తాను. న్యాయ వ్యవస్థపై నాకు నమ్మకం ఉంది. తప్పకుండా నిజం గెలుస్తుందనే విశ్వాసం కూడా ఉంది. మంత్రి కొండా సురేఖ దురుద్దేశపూరితమైన, చౌకబారు వ్యాఖ్యలకు గాను ఆమెపై రూ. 100 కోట్లకు పరువు నష్టం దావా వేశాను. చాలా కాలంగా నిరాధార ఆరోపణలకు అడ్డూ అదుపూ లేకుండా పోయాయి. కొంతకాలంగా సోషల్ మీడియా ద్వారా వ్యక్తిత్వాన్ని దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. ఇక నుంచి అలాంటి ఆరోపణలు చేయకుండా కట్టడి చేయాలి. నేను ఎల్లప్పుడూ వ్యక్తిగత విమర్శల కంటే ప్రజల సమస్యలకు ప్రాధాన్యత ఇస్తాను. రాజకీయ విమర్శల పేరుతో చౌకబారు ఆరోపణలు చేసేవారికి ఈ వ్యాజ్యం ఒక గుణపాఠం అవుతుందని అనుకుంటున్నాను" అని కేటీఆర్ తన ట్వీట్‌లో రాసుకొచ్చారు.

## ఐదు ప్రపంచ రికార్డులతో చరిత్ర సృష్టించిన విజయవాడ డ్రోన్ షో

- విజయవాడలో ఘనంగా డ్రోన్ షో
- వివిధ కళాకృతులతో ఆకట్టుకున్న ఈవెంట్
- మరెక్కడా లేని విధంగా డ్రోన్ షో గ్రాండ్ సక్సెస్



విజయవాడ,అక్టోబర్22,(నిజం చెపుతాం) కేంద్ర పౌరవిమానయాన శాఖ భాగస్వామ్యంతో ఏపీ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఏపీ డ్రోన్ కార్పొరేషన్ నిర్వహించిన డ్రోన్ షో విజయవంతం అయింది. డ్రోన్ సమ్మిట్ లో భాగంగా విజయవాడలోని పున్నమి ఘాట్ లో ఏర్పాటు చేసిన ఈ భారీ ఈవెంట్ లో డ్రోన్ విన్యాసాలు అచ్చెరువొందించాయి. ఇక అసలు విషయానికొస్తే... ఈ డ్రోన్ షో ఐదు ప్రపంచ రికార్డులు నమోదు చేసింది. తద్వారా విజయవాడ డ్రోన్ షో చరిత్ర సృష్టించింది. ఈ మేరకు గిన్నిస్ బుక్ ప్రతినిధులు సీఎం చంద్రబాబుకు సర్టిఫికెట్లు అందజేశారు. 1. డ్రోన్లను ఉపయోగించి అతి పెద్ద భూగోళం ఆకృతి 2. అతి పెద్ద ల్యాండ్ మార్క్ 3. అతి పెద్ద విమానం 4. అతి పెద్ద జాతీయ జెండా 5. ఏరియల్ లోగో... ఇలా విజయవాడ డ్రోన్ షో ఐదు అంశాల్లో ప్రపంచ రికార్డులు నెలకొల్పింది.

## విద్యార్థుల పుట్‌బోర్డు ప్రయాణం...

- స్పందించిన టీజీఎస్ఆర్టీసీ ఎండీ సజ్జనార్
- రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్న సజ్జనార్
- బస్సుల సంఖ్యను పెంచాలని యాజమాన్యం నిర్ణయించిందని వెల్లడి
- విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ కట్టుబడి ఉందని వెల్లడి



హైదరాబాద,అక్టోబర్22,(నిజం చెపుతాం) టీజీఎస్ఆర్టీసీ బస్సుల్లో విద్యార్థులు ఫుట్‌బోర్డ్ ప్రయాణం చేస్తోన్న వీడియోలపై ఆర్టీసీ ఎండీ సజ్జనార్ స్పందించారు. ఓ బస్సులో కొంతమంది విద్యార్థులు ఫుట్‌బోర్డు ప్రయాణం చేస్తోన్న దృశ్యాలు సోషల్ మీడియా ద్వారా తమ దృష్టికి వచ్చాయన్నారు. రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటోందని తెలిపారు. రద్దీకి అనుగుణంగా బస్సులను అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.కొన్ని రూట్లలో విద్యార్థుల రద్దీ విపరీతంగా ఉంటున్న విషయం ఆర్టీసీ యాజమాన్యం దృష్టికి వచ్చిందన్నారు. రద్దీ ఎక్కువగా ఉండే ఆయా రూట్లలో బస్సుల సంఖ్యను పెంచాలని యాజమాన్యం ఇప్పటికే నిర్ణయించిందన్నారు. బస్సులను పెంచే అంశంపై చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. విద్యార్థులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చేందుకు టీజీఎస్ఆర్టీసీ కట్టుబడి ఉందన్నారు.కాగా, షాద్ నగర్-ఆమన్‌గల్ రూట్లలో బస్సులు లేక ఇబ్బందులు పడుతున్నామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌కు కొంతమంది విద్యార్థులు లేఖ రాశారు. ఈ మార్గంలో గతంలో 10 బస్సులు నడిపితే ప్రస్తుతం నాలుగు మాత్రమే నడుస్తున్నట్లు తెలిపారు.



## సినీ నిర్మాత శివరామకృష్ణ అరెస్ట్

హైదరాబాద,అక్టోబర్22,(నిజం చెపుతాం) టాలీవుడ్ సినీ నిర్మాత బూరుగుపల్లి శివరామకృష్ణను పోలీసులు అరెస్ట్ చేశారు. నకిలీ పత్రాలతో 84 ఎకరాల భూమిని కాజేసేందుకు ఆయన ప్రయత్నించినట్టు పోలీసులు గుర్తించారు. పోలీసుల కథనం ప్రకారం... ఆర్కియాలజీ డిపార్ట్ మెంట్ సీనియర్ అసిస్టెంట్ కొత్తిని చంద్రశేఖర్ సాయంతో శివరామకృష్ణ నకిలీ పత్రాలను సృష్టించారు. ఆ తర్వాత బిల్డర్ మారగొని లింగంగౌడ్ సాయంతో ఆ స్థలం తనదేనని చెప్పుకున్నారు.



## త్వరలోనే రీయింబర్స్‌మెంట్ సమస్యను పరిష్కరిస్తా

### - మంత్రి నారా లోకేశ్

అమరావతి,అక్టోబర్22,(నిజం చెపుతాం) ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విద్యార్థులకు తీపి కబురు అందించారు. త్వరలోనే విద్యార్థి మిత్రులు శుభవార్త వింటారని... ఫీజు రీయింబర్స్ మెంట్ నిధులు విడుదల చేయడంపై కసరత్తులు జరుగుతున్నాయని వెల్లడించారు. గత వైసీపీ ప్రభుత్వం విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ చేయకుండా రూ.3,500 కోట్లు బకాయిలు పెట్టిందని ఆరోపించారు. దీనిపై రాష్ట్ర మంత్రివర్గ సహచరులతోనూ, తాను ప్రాతినిధ్యం వహిస్తున్న విద్యాశాఖ అధికారులతోనూ చర్చిస్తున్నానని లోకేశ్ తెలిపారు. త్వరలోనే పెండింగ్ బకాయిల అంశాన్ని పరిష్కరిస్తామని, తాను ఎప్పుడూ విద్యార్థుల పక్షమేనని మంత్రి నారా లోకేశ్ సోషల్ మీడియాలో వివరించారు.

## శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం చుట్టూ సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు



చౌటుప్పల్,అక్టోబర్ 22(నిజం చెపుతాం):

చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని వలిగొండ రోడ్డు 14,వ వార్డులో శ్రీ కంఠమహేశ్వర స్వామి దేవాలయం చుట్టూ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు సిసి రోడ్డు నిర్మాణం పనులు ప్రారంభించారు.రోడ్డు నంబర్ 03, మరియు గణేష్ నగర్ కాలనిలో డ్రైనేజీ నిర్మాణం పనులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్,స్థానిక కౌన్సిలర్ సంధగల్ల విజయ్ సతీష్,ఎండీ బాబా షరీఫ్,కొయ్యడ సైదులు,కంఠమహేశ్వర గుడి ఉపాధ్యక్షులు చెవ్వగోని వెంకటేష్,గౌడ్,నాయకులు ఊడుగు శ్రీనివాస్ గౌడ్(అడ్వకేట్), మునుకుంట్ల సత్యనారాయణ గౌడ్,రమేష్,వర్కాల రవి గౌడ్,ఉడుగు మల్లేష్ గౌడ్ ఉప్మాగుల నాగరాజు గౌడ్,తొర్పునూరి బాబు గౌడ్,ఊడుగు ఇస్తారి గౌడ్,బొంగు రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీజు బకాయిలు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని జిల్లా కలెక్టర్ కార్యాలయాలన్ని ముట్టడి




వేలాది మంది విద్యార్థులతో దద్దరిల్లిన ర్యాలీ

పోలీసులకు విద్యార్థులకు తోపులాట,రణరంగంగా మారిన జిల్లా కలెక్టర్ కార్యాలయం

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 22(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద ఎస్సీ,ఎస్టీ,బీసీ,ఈబీసీ, మైనార్టీ విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి ?7,500 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలి. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య పిలుపు మేరకు బీసీ విద్యార్థి రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ ఆధ్వర్యంలో యాదాద్రి కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించిన వేలాది మంది విద్యార్థులు, విద్యార్థులందరూ ర్యాలీగా వచ్చే తరుణంలో పోలీసులకు విద్యార్థులకు తోపులాటతో కలెక్టరేట్ ఎదుట రణరంగంగా మారింది ముఖ్య నాయకులతో డిప్యూటీ కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...విద్యార్థులకు రావలసిన ఫీజు బకాయిలు 7500 కోట్లను వెంటనే ప్రభుత్వం విడుదల చేయాలి చదువుకునే ప్రతి విద్యార్థికి 20వేల స్కాలర్షిప్ ఇవ్వాలని కళాశాల ఫీజులను ప్రభుత్వమే పూర్తిగా భరించాలి అని జీవో నెంబర్ 29ను రద్దు చేసి ఈ తెలంగాణ రాష్ట్రంలో ఖాళీగా ఉన్న రెండు లక్షల 50 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి స్కైవర్లు ఫ్లైఓవర్లు కట్టడానికి ఎమ్మెల్యే ఆఫీసులు కట్టడానికి మంత్రులకు కార్లు కోనడని డబ్బులు ఉంటాయి గాని విద్యార్థులకు స్కాలర్షిప్లు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మూసిల మురికి తీయడానికి ? లక్ష 50 వేల కోట్లు ఉంటాయి భవిష్యత్తు సంపద కలిగినటువంటి విద్యార్థులకు ఇవ్వడానికి డబ్బులు ఉండవా మిషన్ భగీరథ మిషన్ కాకతీయ లక్షల కోట్ల బడ్జెట్ పెడతారు ఎందుకంటే అవిటి మీద కమిషన్లు వస్తాయి విద్యార్థుల మీద కమిషన్లు రావు100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచింది అదనంగా నియోజకవర్గానికి రెండు గురుకుల ఏర్పాటు చేయాలి, కాలేజ్ హాస్టల్స్ జిల్లా కేంద్రాలతో పాటు హైదరాబాద్లో కలిపి మరో 400 హాస్టల్స్ మంజూరు చేయాలి ఐఐటి ఐఐఎం కోర్సులు చదివే వారికి ఫీజు రియంబర్స్మెంట్ పథకం అమలు చేయాలి, పోటీ పరీక్షల కోసం జిల్లాకు మూడు కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలి, విద్యాశాఖ మంత్రి ఏర్పాటు చేసి విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి, లేని యెడల ప్రభుత్వాన్ని అటుడికించి ధర్నాలు రాస్తారోకోలు బందులు చేసి బస్సులు దానం చేస్తాం అని హెచ్చరించారు.ఈ సమావేశంలో వట్టెం మధు,కరుణాకర్ రెడ్డి, ఎత్తరి చందు,భూక్య బాలాజీ నాయక్,నల్ల గుణవర్ధన్,విజ్ఞాన్,జస్వంత్,ఉపేందర్, మనసా,శంకర్ ,నవీన్,వాసు, శిరీష,రమాదేవి ఉషశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసిన: మండల పార్టీ అధ్యక్షుడు భీమనపల్లి సైదులు



మునుగోడు అక్టోబర్ 22 (నిజం న్యూస్): మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడుతూ అభివృద్దే ధ్యేయంగా ముందుకెళ్తూ నియోజకవర్గ కేంద్రానికి కోట్ల రూపాయల నిధులతో బీటీ రోడ్లు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరు చేయించి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందుతున్నారని ఆయన మాటే శాసనంగా భావిస్తూ మంగళవారం రోజు హైదరాబాదులో ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసిన మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు. రానున్న మంత్రివర్గ విస్తరణలో ఆయనకు మంత్రి పదవి వరించాలని ఆశాభావం వ్యక్తం చేస్తున్నానని మునుగోడు మండలం కాంగ్రెస్ పార్టీ తరపున రాజ్ గోపాల్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలిపారు...

## ధరణి' అక్రమ పట్టాలు రద్దు

### రూ.8కోట్ల విలువైన భూములు స్వాధీనం



మిర్యాలగూడ అక్టోబర్ 22 (నిజం న్యూస్)

ధరణిలో జరిగిన అక్రమాలపై అధికారులు దృష్టి సారించారు. విలువైన భూములను కాజేసేందుకు ధరణిలో నమోదు చేయించుకుని పట్టాలు పొందిన వారి వివ రాలను వెలికితీస్తున్నారు. దామరచర్ల మండ లం కొత్తపల్లి గ్రామ రెవెన్యూ పరిధి తాళ్లవీర ప్పగూడెం శివారులో 23.37 ఎకరాల సీలింగ్ భూమిపై ఉన్న పట్టాలను రద్దు చేసి స్థలాన్ని స్వాదీనం చేసుకున్నారు. ఆ భూమల విలువ బహిరంగ మార్కెట్ లో సుమారు రూ.8 కోట్లు ఉంటుందని తెలుస్తోంది. ఇందుకు సంబం ధించిన వివరాలను సోమవారం దామరచర్ల తహసీల్దార్ జవహర్లాల్ వెల్లడించారు. యాదాద్రి పవర్ ప్లాంట్కు సమీపంలో తాళ్ల వీరప్పగూడెం వద్ద సర్వే నంబర్ 66లో 15.082, ఎకరాలు సర్వేనెంబర్ 67 లో 8.29 ఎకరాలు మొత్తం 23.37 ఎకరాల భూమి జాబిశెట్టి శేషమ్మ పేరుతో ఉండగా 1997లో సీలింగ్ యాక్ట్ ప్రకారం పట్టాదారు నుంచి ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఈ భూము లపై నిబంధనలకు విరుద్ధంగా పట్టాలు పొం దినట్లు ఇటీవల కలెక్టర్కు ఫిర్యాదులు అందడంతో అధికారులు విచారణ జరిపారు. సర్వే నంబర్ 67లో 8.29 ఎకరాలు, సర్వే నంబర్ 66లో 12.39 ఎకరాలకు అక్రమంగా పట్టాలు పొందినట్లు గుర్తించారు. ఈ భూములను అం బటి రామాంజనేయులు 6 ఎకరాలు, వింజం ముసలయ్య 5.29 ఎకరాలు, సాధినేని శ్రీనివాస్ రావు 2.25 ఎకరాలు, రాయికింది. దివ్య 3 ఎకరాలు, నాలావత్ కమిలి 3 ఎక రాలు, ఇండియా సిమెంట్స్ 1 ఎకరం పట్టా పొందారు. ఈ పట్టాలను రద్దు చేస్తున్నామని, భూములను స్వాధీనం చేసుకుంటున్నట్లు తహసీల్దార్ తెలిపారు. ఈ రెవెన్యూ గ్రామ పరిధిలో వివిధ సర్వే నంబర్లలో 120 ఎకరాల సీలింగ్ భూమి ఉందని.. ధరణి అమలు కాగానే పలువురు అక్రమంగా పట్టాలు పొం దినట్లు ఆరోపణలు ఉన్నాయని.. వీటన్నిం టిని కూడా సమగ్రంగా విచారణ జరుపుతు న్నట్లు అధికారుల వెల్లడించారు.

## గ్లోబల్ అయోడిన్ డిఫిషియన్సీ డిజాస్టర్ ప్రివెంటేషన్ డే సందర్భంగా ప్రభుత్వ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమం



మిర్యాలగూడ అక్టోబర్ 22 (నిజం న్యూస్)

తేదీ 21.10.2024న గ్లోబల్ అయోడిన్ డిఫిషియన్సీ డిజాస్టర్ ప్రివెంటేషన్ డే సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని గాంధీ నగర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అయోడిన్ లోపం వల్ల కలిగే రుగ్మతల నివారణపై పాఠశాల విద్యార్థినులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డివిజన్ హెల్త్ ఎడ్యుకేటర్ వి. సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ, "మన శరీరానికి అయోడిన్ ఎంతో అవసరం. ఇది శరీరంలో హార్మోన్లను ఉత్పత్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది, జీవక్రియలను సక్రమంగా నిర్వహించడమే కాకుండా, శరీరంలోని వివిధ అవయవాల ఎదుగుదలకు కూడా దోహదం చేస్తుంది" అని వివరించారు. అయోడిన్ లోపం ఉన్నప్పుడు జీవక్రియ స్తంభిస్తుంది, దాంతో పాటు అలసట, బలహీనత, బరువు పెరుగుదల వంటి సమస్యలు ఏర్పడతాయి.పిల్లల ఎదుగుదలలో అయోడిన్ ఎంతగానో అవసరం, ఇది గర్భిణీ స్త్రీలలో గర్భస్రావం, గర్భ విచ్చితి, పిల్లల్లో బుద్ధి మాంద్యం, ఎదుగుదల లోపం వంటి రుగ్మతలకు దారితీస్తుందని ఆయన స్పష్టం చేశారు. గర్భిణీ స్త్రీలు మరియు పిల్లలు రోజువారీ ఆహారంలో అయోడిన్ తగిన మోతాదులో ఉండేలా చూసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీమతి ఎన్. విజయకుమారి, ఉపాధ్యాయులు నాగలత, నాగరాణి, పార్వతి, హెల్త్ సూపర్ వైజర్లు సుజల, సోములమ్మ, ఆరోగ్య కార్యకర్త మాధవి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి.ఆర్.టి.యు.టి.ఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలి



మోటకొండూరు: అక్టోబరు 22(నిజం చెపుతాం)

మోటకొండూరు మండల కేంద్రంలోని ప్రభుత్వా ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియలో భాగంగా మంగళవారం రోజు ఉపాధ్యాయులకు నమోదు ఫారాలను అందజేసి ఈ సందర్భంగా పి.ఆర్.టి.యు.టి.ఎస్ జిల్లా అధ్యక్షుడు అమరేందర్ రెడ్డి మాట్లాడుతూ...రాబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పి.ఆర్.టి.యు.టి.ఎస్ అభ్యర్థి పింగళి శ్రీపాల్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అందుకోసం అర్హత ఉన్న ప్రతి ఉపాధ్యాయుడు ఓటరును నమోదు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కె.అమరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి.మధుసూదన్,జిల్లా గౌరవాధ్యక్షుడు వీరారెడ్డి,మండల అధ్యక్షుడు కె.ఉమా శేఖర్,మండల ప్రధాన కార్యదర్శి శ్రీపతి నరేందర్,రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షుడు కొడపర్తి సోమయ్య,రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోకేష్,జిల్లా ఉపాధ్యక్షుడు పట్ల రమేష్,జిల్లా కార్యదర్శి భవాని,మండల అసోసియేట్ అధ్యక్షుడు గోవర్ధన్,మండల కార్యదర్శి శ్యాంసుందర్ రెడ్డి, నాయకులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, విశ్వరూపం,సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

## కాలుష్య కారక అదాని సిమెంట్ పరిశ్రమ మాకు వద్దు అంటూ ఉరితాళ్లతో కార్మికుల నిరసన

-కల్లూరి మల్లేశం సిఐటియు జిల్లా కార్యదర్శి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 22(నిజం చెపుతాం)

ప్రజల ప్రాణాలను హరించే అదానీ సిమెంట్ కాలుష్య కారక పరిశ్రమ వస్తే మా బతుకులకు ఉరే అంటూ అదానీ పరిశ్రమ గేటుముందు సిఐటియు ఆధ్వర్యంలో ఉరితాళ్లతో కార్మికుల నిరసన తెలియజేశారు.మంగళవారం కొమ్మాయిగూడెం, రామన్నపేట పరిధిలో రాబోతున్న అదానీ అంబుజా సిమెంట్ పరిశ్రమ ముందు కార్మికులు ఉరి తాళ్లతో నిరసన తెలియజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం మాట్లాడుతూ... సిమెంట్ పరిశ్రమ వాళ్ల మొత్తం ప్రాంతమంతా వాయు నీటి,శబ్ద కాలుష్యం అవుతుందని పలితంగా అస్తమా మరియు గుండె సంబంధిత వ్యాధులు, చర్మ వ్యాధులు వస్తాయని శబ్ద కాలుష్యంతో ప్రజలలో మతిమరుపు వచ్చే ప్రమాదం ఉన్నదని అనేక అధ్యయనాలు తెలియజేస్తున్నాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ గొరిగే సోములు,సిఐటియు జిల్లా కమిటి సభ్యులు బందెల భిక్షం, నాయకులు గాదె నరేందర్,గాదె కృష్ణ,వంగాల మారయ్య, నకిరికంటి రాము,మోటి అంజయ్య ,ఏనుగ నరసింహ,రేగు జంగయ్య,గొరిగ మల్లేశం,రాసాల రమేష్, షానగండ వెంకటేశ్వర్లు, తరిగొప్పుల వెంకట్ రెడ్డి,తన్నీరు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

## నవంబర్ 3న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలి బీసీ జేఏసీ:....




మిర్యాలగూడ అక్టోబర్ 22 (నిజం న్యూస్). మిర్యాలగూడ లో జరుగనున్న బీసీ చైతన్య సదస్సును విజయవంతం చేయాలని బీసీ జెఏసి కోరింది. మంగళవారం మధ్యాహ్నం ఒంటిగంట కు మిర్యాలగూడ బీసీ భవన్ లో జెఏసి నాయకులు కోల సైదులు ముదిరాజ్ అధ్యక్షతన బీసీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ కోల సైదులు, మారం శ్రీనివాస్, తమ్మడబోయిన అర్జున్, దాసరాజు జయరాజు చిలుమరి కృష్ణయ్య, చిలుకూరి బాలు, బంటు సైదులు, పొదిల శ్రీనివాస్, తిరుమలగిరి అశోక్, చిలుకూరు శ్యాము వనం మదన్మోహన్ లు మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో బీసీ వాటా బీసీ లకు దక్కాలని,బీసీ లకు రాజ్యాధికారం దక్కాలని,చట్ట సభల్లో బీసీ లకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ లతో బీసీ మేధావులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.ఈ సమావేశానికి శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న, ఆర్.కృష్ణయ్య, నేతి విద్యాసాగర్, జాజుల శ్రీనివాస్ గౌడ్, రిటైర్డ్ ఐ ఏ ఎస్ చిరంజీవులు, విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కోడెపాక కుమారస్వామి, బిసి టైమ్స్ అధినేత సూర్యరావు, డాక్టర్ పర్వతం, మేకపోతుల నరేందర్ గౌడ్, ఇంకా బీసీ పెద్దలు, బీసీ ప్రొఫెసర్లు తదితరులు హాజరు కానున్నారని తెలిపారు

అన్ని బీసీ సంఘాలు,అన్ని కుల సంఘాల నాయకులు ప్రజా సంఘాల నాయకులు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమం లో బొడ్డు సోములు అవతారపు మురళి, పుప్పాల సత్యం , , సత్యనారాయణ, నల్లగంతుల నాగభూషణం, , మహేష్ గౌడ్, జూలకంటి సత్యం, , పున్న రాములు, ఈశ్వర చారి, తిరందాసు వేణుగోపాలు, బండి రాజుల ఎల్లయ్య ,పాండురంగయ్య, వై శ్రీనివాస్ ,ఎర్రబల్లి ఎంకన్న, మండాది రవికుమార్ ,

కే వీరబాబు, తదితరులు పాల్గొన్నారు..

## ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం-లింగం గౌడ్



మిర్యాలగూడ అక్టోబర్ 22 (నిజం న్యూస్)బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలనీ కోరుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారికి ఈ మెయిల్ ద్వారా లేఖ పంపినట్లు విలేఖరులకు తెలిపిన బీసీ నేత లింగంగౌడ్ కేంద్ర ప్రభుత్వం (బిజెపి ప్రభుత్వం) తీసుకువచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వల్ల బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందనీ, బీసీలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారికి ఈ మెయిల్ ద్వారా లేఖ పంపినట్లు విలేఖరులకు తెలిపారు.ఈ సందర్భంగా జాజుల మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించిన డీఎస్సీ టీచర్ పరీక్షల్లో ఎక్కువ మార్కులు వచ్చిన బీసీలకు ఉద్యోగాలు రాకుండా,అతి తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణాలకు మాత్రం ఉద్యోగాలు వచ్చాయి. ఈ యొక్క రిజర్వేషన్లు బీసీలకు ఉరితాడుగా మారాయి.ఉదాహరణకు నాగర్ కర్నూల్ జిల్లాలో జరిగిన డీఎస్సీ 2024 పరీక్షల్లో ఎస్జీటీ ఉద్యోగాల్లో ఓసి వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు ఉండడంవల్ల మహిళా విభాగంలో 62.97 మార్కులకు కటాఫ్ అయితే అదే బిసి.డి విభాగం మహిళలకు 69.43 కటాఫ్ మార్కులని అన్నారు.ఇక్కడ 7 మార్కుల వ్యత్యాసం ఉందని,అదే పురుషుల విభాగంలో ఓసి అభ్యర్థికి 61.87 కటాఫు అయితే బీసీ.డీ అభ్యర్థికి 70.30 కట్ ఆఫ్ మార్క్లు అని ఇక్కడ 9 మార్కుల వ్యత్యాసం ఉందని విచారం వ్యక్తం చేశారు. ఈ రిజర్వేషన్లు ఇలాగే కొనసాగితే బీసీలకు అన్ని రంగాల్లో తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు.

## తెలంగాణ చేనేత ఐక్య వేదిక సలహా మండలి చైర్మన్ గా కొంగరి నారాయణ నియామకం



మిర్యాలగూడ అక్టోబర్ 22 (నిజం న్యూస్)

హైదరాబాద్, అక్టోబర్ 22, 2024: తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర నూతన కార్యవర్గంలో నల్లగొండ జిల్లా, మిర్యాలగూడ, నందిపాడు గ్రామానికి చెందిన సీనియర్ పద్మశాలి నాయకుడు, నిరాడంబర, నిస్వార్ధ సేవకుడు, అపర చాణక్యుడు గౌరవనీయ కొంగరి నారాయణ ని సలహా మండలి చైర్మన్గా నియమిస్తున్నట్టు ఆ వేదిక అధ్యక్షులు రాపోలు వీరమోహన్ ప్రకటించారు.కొంగరి నారాయణ అనేక సంఘాలలో సేవలు అందించి, చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో కీలక పాత్ర పోషించారు. ఆయన సూచనలు, సలహాలు వేదికకు అవసరం అనివార్యమని భావించి, ఈ నియామకాన్ని తక్షణమే అమల్లోకి తీసుకువచ్చారు.పద్మశాలీ నాయకుల ఆదర్శవంతమైన నేతగా నారాయణ ఫైవ్ మెన్ కమిటీకి చైర్మన్గా వ్యవహరించనున్నారు. తెలంగాణ చేనేత ఐక్య వేదిక పురోభివృద్ధికి ఆయన సూచనలు, సలహాలు అత్యంత విలువైనవిగా ఉంటాయని సంఘం విశ్వాసం వ్యక్తం చేసింది.ఈ సందర్భంగా, రాపోలు వీరమోహన్ నారాయణ కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, సంఘం ఉజ్వల భవిష్యత్తుకు ఆయన అనుభవం ఎంతో తోడ్పడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తెలంగాణ చేనేత ఐక్య వేదిక, హైదరాబాద్

## కొలనుపాక గౌడ సంఘం అధ్యక్ష,కార్యవర్గాన్ని సన్మానించిన భీమగాని సంతోష్ గౌడ్



ఆలేరు అక్టోబర్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని కొలనుపాక గ్రామంలో ఇటీవలే గౌడ సంఘం అధ్యక్షులుగా నూతనంగా ఎన్నికైన మాస పేట రాజు గౌడ్ ను మరియు కార్యవర్గ సభ్యులను మంగళవారం యువ నాయకులు భీమగాని సంతోష్ గౌడ్ వారిని సన్మానించి అభినందించారు.ఈ సందర్భంగా సంఘ అభివృద్ధికి కృషి చేయాలని నూతన కార్యవర్గాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో మడిపల్లి నర్సింలు, కోటగిరి కృష్ణ గౌడ్, ఆరే అశోక్ గౌడ్, దూడల సాగర్, మిట్టపల్లి సుభాష్, భీమగోని సారయ్య, దూసరి గణేష్, గడ్డం సందీప్, నిడిగొండ కృష్ణ కాంత్ తదితరులున్నారు.

## 25న వడపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం మహాసభను విజయవంతం చేయాలి




– సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో అక్టోబరు 22(నిజం చెపుతాం)

ఈ నేల 25వ తేదీన వడపర్తి గ్రామంలో నిర్వహిస్తున్న సిపిఎం భువనగిరి మండల 8వ మహాసభలో సభ్యులందరూ పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు.మంగళవారం సుందరయ్య భవన్ భువనగిరిలో సిపిఎం మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శి వర్గ సభ్యులు కొండ అశోక్ అధ్యక్షతన జరగగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ...రాష్ట్ర ప్రభుత్వం రెండు పంటలకు సంబంధించిన రైతు బరోసా కింద డబ్బులు వెంటనే విడుదల చేసి రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. ఎన్నికల ముందు అనేక వాగ్దానాలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం అమలులో మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఇప్పటికైనా అన్ని రకాల వరి ధాన్యానికి బోనస్ ఇవ్వాలని, రైతులందరికీ రుణ మాఫీ వర్తింపజేయాలని కోరినారు.ఈ మహాసభలో సమీక్షించుకొని రానున్న మూడు సంవత్సరాల కాలంలో మండల సమగ్ర అభివృద్ధి కోసం,మండల ప్రజల సమస్యల పరిష్కారం కోసం భూమి కోసం,కూలి కోసం, ఉపాధి కోసం కార్మికులు, రైతులు,యువకుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమ కర్తవ్యాలను రూపొందిస్తామని నర్సింహ తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దాసరి పాండు, మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మండల కార్యదర్శివర్గ సభ్యులు పల్లెర్ల అంజయ్య,ఏదునూరి మల్లేశం,అన్నంపట్ల కృష్ణ,కొండమడుగు నాగమణి,మండల కమిటీ సభ్యులు సిలివేరు ఎల్లయ్య, పాండాల మైసయ్య,మోటె ఎల్లయ్య,కొండపురం యాదగిరి పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు ను అందుకొన్న బండిరాజుల శంకర్



ఆలేరు అక్టోబర్ 22 (నిజం చెపుతాం)

తెలంగాణ సిటిజెన్స్ కౌన్సిల్ హైదరాబాద్ వారు ప్రకటించిన మహాత్మాగాంధీ గ్లోబల్ పీస్ అవార్డు 2024 ను విద్యావేత్త బండిరాజుల శంకర్ కు ప్రదానం చేశారు.మంగళవారం నాడు హైదరాబాద్ బొగ్గుల కుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్తు ఆడిటోరియంలో జరిగిన మహాత్మాగాంధీ జయంతి ముగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న విధాన పరిషత్తు డిప్యూటి చైర్మన్ బండ ప్రకాశ్, గౌరవ అతిథులుగా పాల్గొన్న ఎం.ఎల్.సి. బొగ్గారపు దయానంద్,బిసి కమీషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్,హైకోర్టు రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ బి.చంద్ర కుమార్,సుప్రీంకోర్టు న్యాయవాది డిఎల్.పాండు,సంస్థ అధ్యక్షులు డా.రాజ్ నారాయణ్,కార్యక్రమ సమన్వయకర్త డా.రవితేజ తదితరుల చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు బంధు మిత్రులు, శ్రేయోభిలాషులు బండిరాజుల శంకర్ ను అభినందించారు.

## పోలగాని వెంకటేష్ గౌడ్ దాతృత్వం. - బూర నాగయ్య కుటుంబానికి పది వేల ఆర్థిక సహాయం



మిర్యాలగూడ అక్టోబర్ 22 (నిజం న్యూస్)

నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ చైర్మన్ పోలగాని వెంకటేష్ గౌడ్ అనునిత్యం ప్రజల సంక్షేమం కోసం సేవలను అందిస్తూ, పేద విద్యార్థులకు సీట్లను ఉచితంగా అందించడం ద్వారా వారికి మంచి విద్యను కల్పిస్తూ, సమాజంలో ప్రతీ ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించడానికి కృషి చేస్తున్నారు.తాజాగా, మిర్యాలగూడ మండలం రాయినిపాలెం గ్రామానికి చెందిన బూర నాగయ్య ఇటీవల యాక్సిడెంట్ లో మరణించడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికంగా సహాయం అందించారు. మంగళవారం బూర నాగయ్య కుటుంబ సభ్యులను కలుసుకొని, వారికీ పది వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన వెంట మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాకునూరి బసవయ్య గౌడ్, మాజీ ఎంపీటీసీ రాగిరెడ్డి జగ్గారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పోలగాని ముత్తయ్య, కస్తూరి భాస్కర్, బూర ఎల్లయ్య, ఏర్పుల రాములు పాల్గొన్నారు.పోలగాని వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ, సమాజంలో ప్రతీ ఒక్కరి సంక్షేమం కోసం పార్టీ అంకితభావంతో పనిచేస్తుందని, పేదల సమస్యలను పరిష్కరించడంలో తమ వంతు పాత్రకు గర్వపడుతున్నామన్నారు.

## రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ కౌన్సిల్ మెంబర్ గా ఎన్నికైన ఐడియా శ్రీనివాస్



ఆలేరు అక్టోబర్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల (ఐడియా) శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ స్టేట్ కౌన్సిల్ మెంబెర్ గా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మంగళవారం నాడు నియామక పత్రాన్ని అందుకున్నారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు మలగారి శ్రీనివాస్, జిల్ల ప్రధాన కార్యదర్శి బెజగం సంతోష్ లకు ఐడియా శ్రీనివాస్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## సిపిఎం ఆలేరు మున్సిపల్ పట్టణ కార్యదర్శిగా ఎంఏ.ఇక్బాల్ ఏకగ్రీవ ఎన్నిక



ఆలేరు అక్టోబర్ 22 (నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని వై ఎస్ ఎన్ గార్డెన్లో జరిగిన సిపిఎం ఆలేరు మున్సిపల్ పట్టణ రెండవ మహాసభ లో సిపిఎం పట్టణ కార్యదర్శిగా ఎంఏ.ఇక్బాల్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మాటూరి బాలరాజు తెలిపారు.వారితో పాటు మరో 9 మంది సభ్యులతో పట్టణ కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు.ఈ ఎన్నికలో మోరిగాడి రమేష్,వడ్డేమాన్ బాలరాజు,బొప్పిడి యాదగిరి,తాళ్లపల్లి గణేష్,చెన్న రాజేష్,కాసుల నరేష్,భువనగిరి గణేష్,శాంత మరియు గౌరవ సభ్యులు గా ఘనగాని మల్లేశం మోరిగాడి చంద్రశేఖర్ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకుంది.ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాట్లాడుతూ భవిష్యత్తు మూడు సంవత్సరాల కాలంలో పట్టణంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం కొన్ని తీర్మానాలు చేసినట్టు తెలిపారు.ఆలేరు లో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రిని ఏర్పాటు చేయాలని అందులో ఐసీయూ సేవలు అందుబాటులోకి తేవాలని,ఆలేరును వెంటనే రెవిన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయాలనీ,పట్టణంలోని యువత నిత్యం హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు పని కోసం వందలాది మంది వెళ్తున్నారని ఇక్కడ పరిశ్రమ స్థాపనకు ప్రభుత్వం కృషి చేయాలనీ,ఆలేరు పెద్ద వాగు పై ఉన్న బ్రిడ్జిని వెడల్పు చేయాలనీ,ఆలేరు మున్సిపాలిటీకి డంపింగ్ యార్డ్ ఏర్పాటు,పట్టణంలోని రంగనాయక గుడి ప్రాంతం ముంపు నుండి కాపాడడం కోసం పెద్దమ్మ గుడి నుండి ఈదెమ్మ గుడి వరకు వరద కాలువ నిర్మించడం,ఆలేరు పట్టణంలోని కాటమయ్య బస్తి నుండి బైపాస్ వరకు సిసి రోడ్డు నిర్మాణం వీధి లైట్లు ఏర్పాటు మరియు పెద్ద వాగు వరకు మురికి కాలువ నిర్మాణం,క్రాంతి నగర్ సిల్క్ నగర్ బీసీ కాలనీ లలో సిసి రోడ్లు మురికి కాలువల నిర్మాణం అలాగే ఆలేరు ప్రాంతం నుండి నిత్యం హైదరాబాద్ లాంటి ప్రాంతాలకు పనులపై వెళ్తున్న ప్రజల అవసరాలకు అనుగుణంగా సూపర్ ఫాస్ట్ ట్రైన్లను పట్టణంలో హాల్టింగ్ చేయడం,రైల్వే ట్రాక్ అవతల కాలనీలోని విద్యార్థులు ఇతర వృత్తుల వారు రోడ్డు దాటే వారి ఇబ్బందులను తొలగించడం కోసం హై స్కూల్ వద్ద మెయిన్ రోడ్డుపై స్కై వే నిర్మాణం,బహదూర్ పేట ఆలేరు మధ్య ఉన్న వాగుపై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం,పెరిగిన జనాభా చిన్న పిల్లల సంఖ్య రిత్య పట్టణంలో కొత్తగా అంగన్వాడి సెంటర్ల ఏర్పాటు వంటి అంశాలపై పలు తీర్మానాలు మహాసభలో ఆమోదించారు.భవిష్యత్ కాలంలో ఆలేరు పట్టణ కమిటీ పై సమస్యల పరిష్కారం కోసం అనేక పోరాటాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

## పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



రాజాపేట,అక్టోబర్ 22(నిజంచెపుతాం)

రాజపేట మండలం పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కాషాగూడెం ప్రాథమిక పాఠశాలను మంగళవారం కలెక్టర్ హనుమంతు కె జెండగె ఆకస్మికంగా తనిఖీ చేశారు.పరిసరాలను పరిశీలించి.పాఠశాల లోని మౌళిక వసతుల ఏర్పాట్లు ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు.అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేయాలని.పాఠశాల పరిసరాలను పరిశు భ్రంగా ఉంచాలని ఉపాధ్యాయులకు సూచించారు.విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసాన సామర్థ్యాలను పరీక్షించారు. హిందీ పాఠ్య పాఠ్య పుస్తకం లో ని పేరా ని పిల్లలతో చదివించారు.పాఠశాలలో చదువుకునే పిల్లల అందరికి స్కూల్ యూనిఫామ్ అందిచడం జరిగిందా అని అడిగి తెలుసుకున్నారు.మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు.మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం పెంచాలన్నారు.అనంతరం కాషాగూడెం లోని అంగన్వాడీ సెంటర్ ను పరిశీలించి , అంగన్ వాడి కేంద్రానికి ప్రతి ఒక్క పిల్లలు తప్పనిసరిగా హాజరయ్యే విధంగా అంగన్వాడీ టీచర్ చూడాలన్నారు.బాల్య దశ లోనే చిన్నారులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా విద్య ను అందించాలన్నారు.పౌష్టిక ఆహారం లోపం ఉన్న విద్యార్థులను గుర్తించి పౌష్టిక ఆహారం అందించాలని తెలిపారు.కేంద్రంలోని పిల్లలకు ఆట, పాటలు నేర్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ దామోదర్, ఎంపీడీవో నాగవేని,ఎంఈఓ చందా రమేష్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సాధువెల్లి లో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



యాదగిరిగుట్ట,అక్టోబర్22(నిజంచెపుతాం)

యాదగిరిగుట్ట మండలం సాదువెల్లి గ్రామంలో అజీవా ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రంలో నాణ్యమైన ధాన్యం అమ్మి ప్రభుత్వ కేటాయించిన మద్దతు ధర పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రైతులు పాల్గొన్నారు.

## నరసింహుడి సేవలో ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం



యాదగిరిగుట్ట,అక్టోబర్ 22(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని మంగళవారం ఎమ్మెల్సీ ఎగ్గే మల్లేశం సందర్శించారు. ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలుకగా ప్రధానాఆలయంలో స్వామివారికి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అర్చకులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు స్వామివారి ప్రసాదం అందజేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్లమెంట్ ఇంచార్జ్ క్యామ మల్లేష్,ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ మంగా వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలి:పశువైద్యాధికారి చంద్రారెడ్డి



రాజాపేట, అక్టోబర్ 22(నిజంచెపుతాం)

పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు రైతులు విధిగా వేయించాలని రాజాపేట మండల పశువైద్యాధికారి చంద్రారెడ్డి అన్నారు. మండలంలోని పాముకుంట గ్రామంలో మంగళవారం గేదెలు, ఆవులకు, నాలుగు నెలల వయసు దూడలకు184 ఉచిత టీకాలు వేయడం జరిగిందన్నారు. కార్యక్రమములో అశోక్, బాలకిషన్,శ్రీకాంత్,ఎడ్ల నరేష్ రెడ్డి పాల్గొన్నారు.

## మూల మలుపులతో వాహనదారులకు ఇబ్బందులు



–పట్టించుకోని అధికారులు

వలిగొండ అక్టోబర్ 22(నిజం చెపుతాం)

మండలంలోని గోపరాజుపల్లి గ్రామం నుండి చిత్తాపురం వెళ్లే దారికి రోడ్డుకు ఇరువైపులా చెట్లు మూసుక పోవడం వల్ల ప్రయాణికులకు, వాహనదారులకు చాలా ఇబ్బందికరంగా ఉంది. ఒక వాహనం వస్తే ఇంకో వాహనానికి వెళ్లడానికి చాలా ఇబ్బందికరంగా ఉంది. ఎదురుగా వస్తున్న వాహనం కనపడకుండా ప్రాణాపాయ స్థితిలో ఉన్నది కావున అధికారులు పట్టించుకోని రోడ్డుకు ఇరువైపులా కంపచెట్లు లేకుండా చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా టీఎస్సివి ని విస్తరిస్తూ.. అన్యాయం జరిగిన చోట అండగా ఉంటుంది



టిఎస్సివి రాష్ట్ర అధ్యక్షుడు, న్యాయవాది నర్రి స్వామి కురుమ

చౌటుప్పల్,అక్టోబర్ 22(నిజం చెపుతాం):

మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు , లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి,హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ సామాజిక చైతన్య వేదికని రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడంలో భాగంగా మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణంలో మునుగోడు నియోజకవర్గం కార్యకర్తల విస్తృత సమావేశాన్ని నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు.ఈ సమావేశంలో చౌటుప్పల్ మండల తెలంగాణ సామాజిక చైతన్య వేదిక మండల అధ్యక్షునిగా బొంగు సాయికుమార్ గౌడ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అనేకమంది కార్యకర్తలు న్యాయవాది నర్రి స్వామినీ శాలువులతో సన్మానించారు.ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి నర్రి స్వామి దిశా నిర్దేశం చేస్తూ ఆర్టిఏ యాక్ట్ మరియు సామాజిక కార్యక్రమాల ద్వారా మన సంస్థను ప్రజల్లోకి తీసుకెళ్లి సేవలు అందించాలన్నారు. బాధ్యతలు స్వీకరించిన బొంగు సాయికుమార్ మాట్లాడుతూ..నా శక్తివంచన లేకుండా సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానని,నాకు ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు న్యాయవాది నర్రి స్వామికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు అనిమల్ల శ్రీరామ్,ముసం చంద్రశేఖర్,పందుల వెంకటేష్,రావుల శ్రీనివాస్,సింగం కృష్ణ,శ్రావణ్ కుమార్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## లిఘనంగా తెలుగుదేశం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షులు సుంకరి జంగయ్య గౌడ్



చౌటువ్పల్, అక్టోబర్ 22(నిజం చెపుతాం):

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మున్సిపల్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సుంకరి జంగయ్య జన్మదిన వేడుకలు తెలుగుదేశం పార్టీ ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.

సందర్భంగా తెలుగుదేశం పార్టీ మరియు కార్యకర్తలు వారిని శాలువతో సన్మానించి, పూలమాలలు వేసి కేక్ కట్ చేయించారు. కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గం ఇంచార్జ్ బడుగు లక్ష్మయ్య, చౌటుప్పల్ మండల ప్రధాన కార్యదర్శి వర్కాల వెంకటేశం గౌడ్,ఉపాధ్యక్షులు నల్ల పర్వతాలు యాదవ్,మున్సిపల్ ప్రధాన కార్యదర్శి సిలువేరు రాజు, గుమ్మడి అంజిరెడ్డి, పోలోజు గోవిందా చారి,యాట వెంకటేశం,గోశిక పాండు,కృష్ణ తేజ, సంజయ్,శ్రీనివాస్ తదితర తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ కాంస్య విగ్రహానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తక్షణమే తొలగించాలి



- - - రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) డిమాండ్

నిజం న్యూస్ బ్యూరో (కాకినాడ జిల్లా) అక్టోబర్ 22: కాకినాడ జిల్లాకే ప్రతిష్టాత్మకమైన అంబేద్కర్ కాంస్య విగ్రహానికి 100 మీటర్ల దూరంలో ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును తక్షణమే తొలగించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అంబేద్కర్) డిమాండ్ చేసింది.సోమవారం సాయంత్రం కాకినాడ జిల్లా కలెక్టరేట్లో ని జేసీ ఛాంబర్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ కి కాకినాడ ముఖద్వారం ఇంద్రపాలెం లాకులు వద్ద ఉన్న ప్రతిష్టాత్మక అంబేద్కర్ కాంస్య విగ్రహం కు 100 మీటర్లు దూరంలో ఏర్పాటు చేస్తున్న బ్రాందీ షాపును అక్కడ నుంచి వేరే చోటకు తరలించాలని డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఆర్పిఐ నేతలు అందించారు. ఆ బ్రాందీ షాప్ ను ఆనుకునే ఉపాధ్యాయ అసోసియేషన్ మందిరం ఉందన్నారు. యానం నుంచి సామర్లకోట వెళ్లే వాహనాలు ఆ షాపు ముందు మార్గం నుండే వెళ్లాలని ఆ మార్గం మందు బాబులతో తరచూ బ్లాక్ అవుతుందని ట్రాఫిక్ తీవ్ర అంతరాయం కలుగుతుందని ఆయన వివరించారు. మహనీయుని విగ్రహానికి ఆనుకుని ఏర్పాటుచేసిన బ్రాందీ షాపును వేరే చోటకి తరించుకోవాల్సింది గా షాపు యజమాన్యాన్ని ఆదేశించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శీలం వినోద్, బి.అప్పారావు, బీర విజయకుమార్, టి స్వప్న, పి.మంజు పాల్గొన్నారు.

## నలుగురు ఐఏఎస్ లపై బెయిలబుల్ వారెంట్ జారీ చేసిన హైకోర్టు



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22: కోర్టు ధిక్కరణ కేసులో నలుగురు ఐఏఎస్ అధికారుల పై హైకోర్టు బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. తామిచ్చిన ఆదేశాలను అమలు చేయని పక్షంలో కోర్టు ముందు నేరుగా హాజరై వివరణ ఇవ్వాలని ఇచ్చిన ఆదేశాలను అధికారులు పాటించక పోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. జలవనరుల శాఖ ముఖ్యకార్యదర్శి శశిభూషణ్ కుమార్, ఆర్థికశాఖ ముఖ్యకార్యదర్శి ఎస్.ఎస.రావత్, కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా, జలవనరులశాఖ ఈఈ డీవీ.రామ్‌గోపాల్‌పై బెయిలబుల్ వారెంట్ జారీ చేసింది. హైకోర్టు రిజిస్ట్రీ.. వారెంట్ అమలు చేసేందుకు వీలుగా విచారణను నవంబర్ 27కి వాయిదా వేసింది. ఈ మేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు ఇటీవల ఉత్తర్వులు జారీ చేశారు.

## వచ్చే ఏడాది నుంచి 'పది'లో అంతర్గత మార్కులు : పిఏపి




నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22 : వచ్చే విద్యా సంవత్సరం నుంచి పదో తరగతిలోనూ అంతర్గత మార్కుల విధానాన్ని ప్రవేశపెట్టాలని పాఠశాల విద్యాశాఖ భావిస్తోందని ది పేరెంట్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (%ూాూా%) ఒక ప్రకటన లో పేర్కొంది. సిలబస్ మార్పు చేసినందున పరీక్ష విధానంలోనూ మార్పులు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోందని తెలిపింది. ప్రస్తుతం ప్రభుత్వ, ప్రైవేట్లోని అన్ని పాఠశాల లకు జాతీయ విద్య పరిశోధన, శిక్షణ మండలి (ఎన్సీఈఆర్టీ) సిలబస్ నే అమలు చేస్తున్నారని, విద్యార్థులు ఎన్సీఈఆర్టీ సిలబస్ చదువుతూనే రాష్ట్ర బోర్డు పరీక్షలు రాస్తున్నారని, అయితే సీబీఎస్ఈ విధానంలో అంతర్గత మార్కుల విధానం ఉందని, గతంలో నిరంతర, సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) విధానంలో అంతర్గత మార్కులు ఉండగా.. 2019లో వీటిని రద్దు చేశారని వారు పేర్కొన్నారు. అంతర్గత మార్కుల విషయంలో ప్రభుత్వ బడులు నిబంధనలు పాటిస్తున్నా.. ప్రైవేటు పాఠశా లలు ఇష్టారాజ్యంగా మార్కులు వేసుకుంటు న్నాయని ఫిర్యాదులు రావడంతో ఆ విధానాన్ని రద్దు చేశారని తెలిపారు. ఇప్పుడు 2025-26 విద్యా సంవత్సరం నుంచి పదిలో రాత పరీక్షకు 80 మార్కులు, అంతర్గతంగా 20 మార్కులు ఇచ్చేందుకు అధికారులు కసరత్తు చేపట్టారని, పాఠశాలలు ఇష్టారాజ్యంగా మార్కులు వేసు కోకుండా పకడ్బందీ విధానాన్ని తీసుకు వచ్చేలా ఆలోచన చేస్తున్నారని, సీబీఎస్ ఈలో అంతర్గత మార్కులు 20కి 20 వేసుకోకుండా ప్రత్యేక విధానాన్ని అమలు చేస్తున్నారని వివరించారు.

## ప్రెసింగి ఆదినారాయణ కు రైతు సంఘం సత్కారం

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22 : సూపర్ బజార్ చైర్మన్ గా ఎన్నికైన జనసేన రాష్ట్ర నాయకుడు ప్రెసింగి ఆదినారాయణ ను ఆర్ టి సి కాంప్లెక్స్ రైతు బజార్ రైతు సంఘం మంగళవారం సత్కరించింది. ప్రముఖ సామాజికవేత్త దూసర్లపూడి రమణ రాజు చేతుల మీదుగా అంబేద్కర్ చిత్రపటాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమణరాజు మాట్లాడుతూ దివంగత ఎస్ ఆర్ ఎం టి అధినేత కంటిపూడి వీర్రాజు చౌదరి హయాం లో, అప్పటి తొలి చైర్మన్ యార్లగడ్డ దశరథ రామారావు చేసిన కృషికి, సూపర్ బజార్ కాంప్లెక్స్ నిర్మాణం నగర చరిత్రలో నిలిచిన అపూర్వ ఘట్టం కాగా, ఇందుకు దోహదమ యిన దివంగత లోక్ సభాపతి గంటి మోహన చంద్ర బాలయోగి, మాజీ మున్సిపల్ చైర్మన్ జ్యోతుల సీతారామ మూర్తి, సహకార సంస్థ చైర్మన్ ఆకాశం శ్రీరామ చంద్ర మూర్తి తోడ్పాటు వలన సూపర్ బజార్ అగ్రగామిగా నిలిచిందన్నారు. మరల ప్రెసింగి ఆదినారాయణ హయాంలో పదవీ బాధ్యతలకు మాత్రమే పరిమితం కాకుండా అభివృద్ధికి మలుపుగా నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టాలని మెగా సూపర్ బజార్ చేయాలని కోరారు.

# అమరావతి యువకుడికి సారీ చెప్పిన ఏపీ మంత్రి లోకేష్


Lokesh Nara
@naralokesh · Follow

Thank you for bringing this to m
attention. I sincerely apologize t
all commuters for the
inconvenience caused. We' ll
promptly review the situation ar
take necessary steps to ensure
smoother movement. Appreciat
your patience and understandin

Vinay Jonnalagadda @vinayj

సమస్యను ఎక్స్ ద్వారా ట్వీట్ చేసిన అమరావతి యువకుడు

వెంటనే స్పందించి.. పరిష్కరిస్తామని నారా లోకేష్ హామీ

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22 : అమరావతి ప్రాంతానికి చెందిన యువకుడికి మంత్రి నారా లోకేష్ క్షమాపణలు చెప్పారు. తప్పు జరిగిందని చెబుతూనే.. ఆ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మరోసారి ఇలా జరగకుండా చూసుకుంటానని మంత్రి హామీ ఇచ్చారు. సామాన్యుడి ట్వీట్‌కు స్పందించి సారీ చెప్పి .. పెద్ద మనసు చాటుకున్నారు నారా లోకేష్. యువకుడు తన ట్వీట్‌లో.. 'ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు..వీఐపీల రాకపోకల కారణంగా కరకట్ట రోడ్డును ప్రతి రోజూ 8 గంటల పాటూ బ్లాక్ చేస్తున్నారు. ప్రతి రోజూ ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. అలాగే సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు బ్లాక్ చేస్తున్నట్లు చెప్పారు. ఇలా రోడ్డును బ్లాక్ చేయడకుండా ఉంటే బావుంటుందని.. అన్ని గంటలు బ్లాక్ చేయకుండా చూడాలి' అన్నారు.ఈ అంశంపై కచ్చితంగా సమీక్ష చేసి.. సామాన్యులకు ఊరట కలిగేలా తగిన చర్యలు తీసుకుంటాము. ఈ విషయంలో ఓర్పుగా ఉండి అర్థం చేసుకున్నందుకు అభినందిస్తున్నాను అంటూ ట్వీట్ చేశారు.

## ఎం హెచ్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షునిగా వెంకటరమణ



నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22 : మన హక్కులకై పోరాడు సాధించు ఉద్యమ సంస్థ, ఇండియన్ యాక్ట్స్ అవేర్నెస్ వాలంటరీ ఆర్గనైజేషన్ సంస్థ రాష్ట్ర అధ్యక్షునిగా కుందేటి వెంకటరమణ నియమితులయ్యారు. మంగళవారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా, రంగంపేట మండలం, వడిశలేరులో జరిగిన కార్యక్రమంలో పాత కమిటీలను రద్దుచేసి ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు అయ్యంకి సురేష్ బాబు వెంకట రమణ ను నూతన అధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని ఆయనకు అందించారు. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ 2008 సంవత్సరం నుండి సమాచార హక్కు చట్టం గూర్చి వెంకటరమణ ప్రజలకు, అధికారులకు అవగాహన కల్పిస్తూ సమాచార హక్కు చట్టం ద్వారా అనేక శాఖల్లో అవినీతిని వెలికి తీశారని, వివిధ రంగాల్లో అనేక సేవలు అందించారని కొనియాడారు. అనంతరం వెంకటరమణను ఘనంగా సన్మానించారు. వెంకటరమణ మాట్లాడుతూ సంస్థ ప్రతినిధులతో కలిసి ప్రజలకు చట్టాలపై అవగాహన కల్పించడానికి బాధ్యతగా పని చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా చైర్మన్ కోడి కిషోర్, కాకినాడ జిల్లా చైర్మన్ డొక్కా దుర్గారావు, జగ్గంపేట మండలం చైర్మన్ చిలుకోటి చిట్టిబాబు తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## సరికొత్త ఆలోచనలతో ముందుకు రండి



స్వచ్ఛ సుందర పార్వతీపురం సమావేశంలో పేర్కొన్న జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం, అక్టోబర్ 22(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం పట్టణాన్ని స్వచ్ఛ సుందర పార్వతీపురంగా తీర్చిదిద్దడంలో సరికొత్త ఆలోచనలతో ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ ప్రభుత్వ పాఠశాలల ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. స్వచ్ఛ సుందర పార్వతీపురంలో అందరిని భాగస్వాములను చేసేందుకు ప్రణాళికను సిద్ధం చేస్తున్నామని, పండుగ వాతావరణంలో ప్రజలను భాగస్వాములను చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో స్వచ్ఛ సుందర పార్వతీపురం, అంగన్వాడీల సుందరీకరణపై ఆయా శాఖల అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వచ్ఛ సుందర పార్వతీపురంలో భాగంగా ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేదించడం, చెత్త సేకరణ చేసి ఎక్కడికక్కడ శుభ్రపరచడం ద్వారా స్వచ్ఛ పార్వతీపురంగా రూపుదిద్దుకోగలదని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. తడిచెత్తను, పొడి చెత్తను వేరుచేసి చెత్త నుండి సంపదను సృష్టించడం, పిల్లల కొరకు సుందరమైన పార్కులు, ముఖ్యకూడళ్లలో స్క్రాప్ ఆర్ట్స్, బర్రెల గ్రౌండ్ వంటివి ఏర్పాటు చేసేందుకు సంకల్పించినట్లు చెప్పారు. ఇందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. స్వచ్ఛ సుందరీకరణలో అంతకుముందు, సుందరీకరణ తదుపరి ప్రతిబింబించే చిత్రాలను ప్రజలకు అర్థమయ్యేలా ఏర్పాటుచేయాలని చెప్పారు. అనుమతితో మాత్రమే ఫ్లెక్సీ బోర్డులు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకోవాలని పురపాలక సంఘ టౌన్ ప్లానింగ్ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇంకా మరింత సుందరంగా పార్వతీపురంను తీర్చిదిద్దేందుకు సరికొత్త ఆలోచనలతో ముందుకురావాలని ఉపాధ్యాయులను కలెక్టర్ కోరారు.అంగన్వాడీ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలి: ఐసిడిఎస్ అధికారులను ఆదేశించిన కలెక్టర్జిల్లాలో 516 అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని, వాటికి మంచి రంగులు వేసి అందంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటికే పెయింటింగ్స్ వేయించి ఉన్నవాటిని మినహాయించి, మిగిలిన కేంద్రాలకు లోపల, వెలుపల నిర్దేశించిన రంగులను వేయాలని పేర్కొన్నారు. గోడలపై బొమ్మలను వేయించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ప్రతి అంగన్వాడీ కేంద్రానికి వెలుపల అందరికీ కనిపించేలా నేమ్ బోర్డ్ ఏర్పాటుచేయాలని, కేంద్రానికి అవసరమైన ఫర్నిచర్, బోర్డులు ఇతరత్రా సామాగ్రిని పంపిణీచేస్తామని కలెక్టర్ తెలిపారు. పిల్లలు వచ్చి చక్కగా చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించాలని కలెక్టర్ తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖాధికారి ఎం.ఎన్.రాణి, జిల్లా విద్యాశాఖాధికారి జి. పగడాలమ్మ, ఇతర జిల్లా అధికారులు, ఆర్ట్స్ అండ్ క్రాఫ్ట్స్ ఉపాద్యాయులు, సిడిపిఓలు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ దృష్టికి బడిదేవర కొండ సమస్య



జనవాణిలో ఫిర్యాదు చేసిన జనసేన పిఓసి ఆదాడ మోహన్ రావు

పార్వతీపురం అక్టోబరు 22(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం లోని బడిదేవరకొండ సమస్యను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకువెళ్లినట్లు జనసేన పార్టీ పార్వతీపురం నియోజకవర్గం పిఓసి ఆదాడ మోహన్ రావు తెలిపారు. మంగళవారం మంగళగిరిలో జరిగిన జనవాణి కార్యక్రమంలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. జనవాణి కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే బత్తుల రామకృష్ణకు బడిదేవర కొండపై జరుగుతున్న అక్రమ గ్రానైట్ తవ్వకాలపై ఫిర్యాదు అందజేశానన్నారు. ఫిర్యాదుకు స్పందించిన ఎమ్మెల్యే వెంటనే జిల్లా కలెక్టర్ తో పాటు సంబంధిత శాఖల అధికారులతో ఫోన్లో మాట్లాడేందుకు ప్రయత్నించారన్నారు. అయితే వారు ఫోన్ ఎత్తకపోవడంతో ఈ సమస్యపై తీవ్రంగా స్పందిస్తామని హామీ ఇచ్చారన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడిదేవర కొండపై గ్రానైట్ తవ్వకాల అనుమతులకు కుట్ర జరిగిందని ఆరోపించారు. స్వార్థ ప్రయోజనాలతో కొంతమంది రాజకీయ నాయకులు, అధికారులు కలిసి కుట్రపూరితంగా బడిదేవర కొండపై అక్రమ తవ్వకాలకు అనుమతులుమంజూరు చేసినట్లు ఆరోపించారు. పార్వతీపురం పరిసర ప్రాంతాల్లో నిత్యం వర్షాలు కురిసేందుకు బడిదేవరకొండ ఎంతో దోహదపడుతుందన్నారు. పార్వతీపురం మండలంలోని పలు ప్రాంతాలకు చెందిన గిరిజనులతో పాటు పలు గ్రామాలకు చెందిన ప్రజలు తరతరాలుగా బడిదేవర కొండపై కొలువై ఉన్న బడిదేవర తల్లిని పూజిస్తున్నారన్నారు. ఈ కొండపైనే నిత్యం వరద పాశం పోస్తారన్నారు. ఫారెస్ట్ భూముల్లో ఉన్న కొండపై గతంలో అనుమతులు రద్దు చేసి మళ్లీ ఏ విధంగా అనుమతులు ఇస్తారని ఆయన అన్నారు. బడిదేవరకొండను కంపెనీకి కట్టబెట్టేందుకే తరువాత కమిటీ పేరుతో తమ ఇష్టానుసారంగా నివేదికలు రాసి కొండను కంపెనీకి కట్టబెట్టారన్నారు. కొండపై నుండి వచ్చే నీటిధారతో గిరిజనులు తాగునీటిని పొందుతున్నారన్నారు. బడిదేవర కొండపై గతంలో గిరిజనులకు ఫారెస్ట్ భూములంటూ పట్టాలు ఇచ్చారన్నారు. ఆ భూముల్లో గిరిజనులు పలు పంటలను సాగు చేస్తున్నారన్నారు. బడిదేవర కొండపై దొరికే అటవీ ఫల సాయాన్ని సహకరించే గిరిజనులు జీవనాన్ని సాగిస్తున్నారు. కొండ మొదలుభాగం ఫారెస్ట్, గ్రానైట్ తవ్వకాలు జరిపే కొండ చివరిభాగం, మధ్యభాగం రెవెన్యూగా మార్చి గ్రానైట్ కంపెనీకి కట్టబెట్టారని ఆరోపించారు. బడిదేవర కొండపై గ్రానైట్ తవ్వకాల వలన పర్యావరణం దెబ్బతింటుందన్నారు. బడిదేవర కొండపై జరుగుతున్న అక్రమ గ్రానైట్ తవ్వకాలను అడ్డుకునేందుకు జనసేన పార్టీ గిరిజనుల పక్షాన పోరాడుతుందన్నారు. పర్యావరణాన్ని పరిరక్షించేందుకు తమ పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కంకణం కట్టుకున్నారన్నారు.

# ఘనంగా కొమరం భీం 123 వ జయంతి



ఆదివాసీ నాయకుడు తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22 : కొమరం భీం 123 వ జయంతి ని ఆదివాసీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఆదివాసి జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ ఆధ్వర్యంలో జరిగాయి. మంగళవారం దేవీపట్నం మండలం పోతవరం గ్రామంలో ఎంపీపీ పాఠశాలలో కొమరం భీం 123 జయంతిని ఘనంగా నిర్వహించారు. కొమరం భీం చిత్ర పటానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆదివాసీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆదివాసి పోరాట యోధుడు కొమరం భీం జల్ జంగిల్ జమీన్ నినాదంతో ఆదివాసీల హక్కుల కోసం అలుపెరగన పోరాటం చేసి ఆదివాసీల స్వయంపాలన రాష్ట్ర సాధనే లక్ష్యంగా పోరాటం సాగించి అమరుడైన పోరాట యోధుడు అని శేఖర్ అన్నారు. ఆదివాసీ యువతీ యువకులు కొమరం భీం పోరాట స్ఫూర్తితో షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న భూమి, నీరు, అడవి సహజ సంపదలు, వంద శాతం ఉద్యోగాల పై మాకే హక్కులు కావాలని ఉద్యమించి సాధించినప్పుడే కొమరం భీం కు నిజమైన నివాళులు అర్పించినట్టన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎమ్ పండు రెడ్డి, ఉపాధ్యాయుడు కొమరం రామ కృష్ణ దొర, స్కూల్ చైర్మన్ కొమరం వెంకటేశ్వర్లు దొర, మాజీ చైర్మన్ తుర్రం రమేష్ దొర, ఆదివాసి జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కారం రామన్న దొర విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉన్నత ఆదర్శ విలువలు కలిగిన గొప్ప మానవతావాది ఎస్ఆర్.శంకరన్..

-జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి



కాకినాడ, అక్టోబర్22 (నిజం చెపుతాం ప్రతినిధి): దేశ చరిత్రలో ఉన్న ఐఏఎస్ అధికారులలో ఉన్నత ఆదర్శ విలువలు కలిగిన గొప్ప మానవతావాది ఎస్ఆర్.శంకరన్ అని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం ఎస్ఆర్.శంకరన్(సిరిగరత్తూర్ రామనాధన్ శంకరన్) 90వ జయంతిని పురస్కరించుకుని కాకినాడ కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఉన్న ఆయన విగ్రహానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్, ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్.భవనా, జిల్లా రెవెన్యూ అధికారి డా.డి.తిప్పేనాయక్, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ వైడీ.రామారావు తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ దేశంలో గుర్తుపెట్టుకునే ఉత్తమ ఐఏఎస్ అధికారులలో ఎస్ఆర్.శంకరన్ ఒకరని అన్నారు. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావనా మాట్లాడుతూ ఎస్ఆర్ శంకరన్ బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కృషి చేశారన్నారు. కాకినాడ ఆర్డీఓ ఎస్.మల్లిబాబుమాట్లాడుతూ జీవితాంతం ప్రజలకు నిబద్ధులై ఉండే అరుదైన అధికారుల్లో ఎస్ఆర్ శంకరన్ ప్రథమ స్థానంలో ఉంటారన్నారు. రెడ్ క్రాస్ చైర్మన్ వై.డి రామారావు మాట్లాడుతూ ఆయన బతికినంత కాలం దళిత, గిరిజిన, ఆదివాసీ అట్టాడుగు వర్గాల కోసం ప్రత్యేకంగా పనిచేసి వారి గుండెల్లో ప్రత్యేక స్థానం సంపాదించారన్నారు. అంటారనితనం రూపుమాపడానికి ఆయన కృషి ఎంతో ఉందని, పేదవర్గాలకు ఇళ్ల స్థలాలు , భూములు పంపిణీ చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని దళిత వేత్త రామేశ్వరావు అన్నారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, కలెక్టరేట్ అధికారులు సిబ్బంది, ఎస్సీ, ఎస్టీ బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నూరు శాతం చిన్న పిల్లల సురక్షితమైన జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దేందుకు కృషి..

–జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి.

కాకినాడ, అక్టోబర్22 (నిజం చెపుతాం ప్రతినిధి): జిల్లాలో చిన్నారుల భద్రత రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ నూరు శాతం చిన్న పిల్లల సురక్షితమైన జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు.

చిన్నారుల భద్రతా, సంరక్షణ, లైంగిక వేధింపులకు గురవకుండా చిన్నారులను కాపాడుకోవడం వంటి అంశాలపై కాకినాడ సీపోర్ట్ లిమిటెడ్, పడాల చారిటబుల్ ట్రస్ట్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులకు వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ట్రైనీ కలెక్టర్ హెచ్ఎస్ భావనా, అడిషనల్ ఎస్పీ ఎంజేవీ భాస్కర రావులతో కలిసి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రస్తుత రోజుల్లో నిత్యం చిన్నారులు ఏదో ఒకరకంగా లైంగిక వేధింపులకు గురవుతున్నారు. చిన్న వయసులో జరిగే లైంగిక వేధింపుల నుంచి మన పిల్లలను కాపాడుకోవడానికి తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలన్నారు. జిల్లాలో చిన్నారుల భద్రత రక్షణకు అధిక ప్రాధాన్యతనిస్తూ నూరు శాతం చిన్న పిల్లల సురక్షితమైన జిల్లాగా కాకినాడను తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు సూచించారు. చిన్నపిల్లల పట్ల ప్రవర్తించాల్సిన తీరుపై సరైన అవగాహన లేకపోవడం వలన మన చుట్టుపక్కల ప్రాంతాల్లోని చిన్నారులు తరుచుగా లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నారు. 18 సంవత్సరాల లోపు ఉన్న ప్రతి ఒక్కరు పిల్లలేనని, 97 శాతం అందరూ తెలిసిన వారి నుంచే పిల్లలు తరచుగా లైంగిక వేధింపుల బారిన పడుతున్నారన్నారు.



పిల్లలతో కలిసి పని చేసే ప్రభుత్వ ప్రైవేటు స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో తల్లిదండ్రులతో పాటు చిన్నారులకు సురక్షితమైన స్పర్శ, చెడు స్పర్శ వంటి అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. చిన్నారులను లైంగిక వేధింపుల భారీ నుంచి కాపాడేందుకు జిల్లాలో విద్య జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ డ్రామా, పోలీస్, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేకంగా కృషి చేయాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా హెల్ప్ లైన్ నెంబర్ ఒకటి ఏర్పాటు చేసి పిల్లలపై వేధింపుల విషయంలో వచ్చే సమస్యలు స్వయంగా పడాల చారిటబుల్ ట్రస్ట్ ఆధర్యంలో, జిల్లా స్థాయి అధికారుల సహాయంతో పరిష్కరించే దిశగా ఆలోచిస్తున్నామని ఆయన వివరించారు.

పడాల చారిటబుల్ ట్రస్ట్ సీఈవో సూర్య ప్రసాద్ మాట్లాడుతూ చిన్నారులలో భౌతికంగా వారి శరీరంలో కలిగే మార్పులు, భావోద్వేగాలు, నిర్లక్ష్యం వంటి కారణాలతో లైంగిక వేధింపులకు గురవుతున్నారన్నారు. తరచుగా చిన్నారులు లైంగిక వేధింపులకు గురికావడాని గల కారణాలు, చిన్నారులకు రక్షణ కల్పిస్తూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన వివిధ చట్టాలకు సంబంధించి ఎన్సీపీఆర్, పోక్సో చట్టాలపై ఆయన పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. లైంగిక వేధింపుల పరిష్కార మార్గంలో భాగంగా మండల స్థాయిలో బాలల రక్షణ కమిటీలు ఏర్పాటు వేసి, తద్వారా ట్రెయిన్సర్స్ ని తయారు చేసి ప్రతీ స్కూల్, హాస్టల్, గ్రామం లో అవగాహనా తరగతులు నిర్వహించాలని ఆయన సూచించారు.

ఈ వర్క్ షాప్ లో జేడ్పీ సీఈవో వీవీవీఎస్.లక్ష్మణ రావు, ఇంచార్జ్ డీఆర్డీఏ పీడీ కె శ్రీరమణి, ఐసీడీఎస్ పీడీ కె.ప్రవీణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, డీఈవో పీ.రమేశ్, సీపీవో పీ త్రినాథ్, డీపీవో వి.రవికూమార్, ఇతర వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రికి 50 బెడ్స్ అందజేసిన మంత్రి సుభాష్



తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం), అక్టోబర్, 22..నిజం చెపుతాం న్యూస్ ..

రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేలా రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి సిఎస్ఆర్ నిధుల ద్వారా 50 నూతన బెడ్లు అందించడం జరిగిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి శుభాష్ తెలిపారు. మంగళవారం మంత్రి రామచంద్రపురం ఏరియా ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుత సీజన్లో వైరల్ జ్వరాలు సంభవిస్తున్నాయని.. 12 సంవత్సరాల లోపు చిన్న పిల్లలు ఎక్కువగా జ్వరాలు బారిన పడి ఆసుపత్రులకు వస్తున్నారన్నారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రి 100 పడకల ఆసుపత్రి అయినప్పటికీ ఆసుపత్రిలో 70 బెడ్లు మాత్రమే ఉన్నాయని అవి కూడా పాడైపోయి అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. కానీ జ్వరాలు బారినబడిన రోగులు ఎక్కువమంది ఆసుపత్రికి వస్తుండడంతో బెడ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని అధికారులు మంత్రి దృష్టికి తీసుకువచ్చిన నేపథ్యంలో సిఎస్ఆర్ నిధుల ద్వారా ఆసుపత్రికి 50 నూతన బెడ్లను సమకూర్చడం జరిగిందన్నారు. ఆసుపత్రిలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నారని తెలిపారు. రోగులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారన్నారు.వైద్యులు, సిబ్బంది, సెక్యూరిటీ గార్డులు, పారిశుద్ధ్య కార్మికులు తమ విధులు చక్కగా నిర్వర్తిస్తున్నారని కొనియాడారు. రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి భవిష్యత్తులో కూడా అవసరమైన సౌకర్యాలని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేలా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి సూపరిండెంటెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్, ఆసుపత్రి వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారధి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 22..నిజం చెపుతాం న్యూస్


విజయవాడలో బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహిస్తున్న బి.జె.పి – వారధి కార్యక్రమంలో భాగంగా అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే వివిధ సమస్యలపై ప్రజల నుండి పిర్యాదులు స్వీకరించారు. ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ.... అర్జీల పరిష్కారం కోసం

త్వరితగతిన కృషి చేస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో వారధి సమన్వయ కర్త కిలారి దిలీప్ పాల్గొన్నారు.

## యార్లగూడెం నుంచి యాదవోలు వెళ్ళు రోడ్డు వాహన చోదకులకు నరకప్రాయం లి

నిజం న్యూస్ బ్యూరో(కాకినాడ జిల్లా)అక్టోబర్ 22 : తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లి మండలం, యర్ణగూడెం నుంచి యాదవోలు వెళ్ళు రోడ్డు పరిస్థితి దయనీయ పరిస్థితిలో అస్త వ్యస్తంగా తయారయ్యింది. నిత్యం ప్రయాణికులతో రద్దీ గా ఉండే ఈ మార్గం గోతుల మయంగా మారి నరక ప్రాయంగా తయారయ్యింది. ఈ మార్గం పొలాల మధ్య ఉండే పుంతను తలపిస్తుంది. ప్రయాణికులుచీకటి పడితే ద్విచక్ర వాహనాలు దారులు ఈ మార్గం లో రావద్దు అని హెచ్చరిస్తున్నా, ఈ రహదారిలో రాకపోకలు మాత్రం జరుపుతూనే ఉన్నారు. స్థానిక గ్రామ ప్రజలు, పాలకులు ఇప్పటికైనా ఈ రొడ్డును వేయించాలని కోరుతున్నారు. నిత్యం జరుగుచున్న యాక్సిడెంట్ల వల్ల ఎన్నో కుటుంబాలు రోడ్డున పడుచున్నా ఎవరు పట్టించుకోవడం లేదని పలువురు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం జేస్తున్నారు...! ఇప్పటికైనా స్థానిక ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డును నిర్మించాలని వాహన చోదకులు కోరుతున్నారు. ముఖ్యంగా ద్విచక్ర వాహనాలు టైర్లుజారి పడి పోవడం వల్ల ఎక్కువగా వాహన దారులు ఈ రహదారిలో ఆక్సిడెంట్లకు గురవుతున్నారు.

## నేడు వైసీపీ ప్రముఖులకు సత్కారం -అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి



తూర్పుగోదావరి జిల్లా (అనపర్తి)అక్టోబర్ 22..నిజం చెపుతాం న్యూస్..

బుధవారం బలబద్రపురం ఎమ్మెస్సార్ ఎం. ఎస్. ఆర్ ఫంక్షన్ హాల్ నందు అనపర్తి నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విస్తృ స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి తెలిపారు.తెలియజేశారు.ఈ సందర్భంగా వైసీపీయువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన రాజానగరం మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా,తూర్పుగోదావరి జిల్లా వైసీపీ అధ్యక్షుడు మాజీ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు మాజీ మంత్రి కురసాల కన్నబాబు కి అభినందన సత్కారం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడంలో పార్టీ శ్రేణులు భాగస్వాములు కావాలని డాక్టర్ సూర్యనారాయణరెడ్డి పిలుపునిచ్చారు. నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశానికి అనపర్తి నియోజకవర్గ ప్రింట్ మీడియా, ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు తప్పక హాజరై కార్యక్రమానికి తమ మీడియా సంస్థల ద్వారా తగు ప్రచారాన్ని కల్పించాల్సిందిగా డాక్టర్ సూర్యనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

## కుటుంబానికి ఆసరాగా నిలిచిన హెూప్ స్వచ్ఛంధ సేవా సంస్థ



ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా (రామచంద్రపురం)అక్టోబర్ 22..నిజం చెపుతాం న్యూస్..

రామచంద్రపురం మండలం తోటపేట గ్రామానికి చెందిన దామిశెట్టి చిట్టి వీరబాబు ఇటీవల మరణించడంతో ఆ కుటుంబానికి హెూప్ స్వచ్ఛంధ సేవా సంస్థ సభ్యులు ఆసరాగా నిలిచారు.సోమవారం ఆ కుటుంబాన్ని సందర్శించిన హెూప్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు యరుబండి వీరు, దొడ్డ సుబ్బారావు, గాదంశెట్టి సతీష్ ఆ కుటుంబ సభ్యులకు నిత్యావసర వస్తువులతో పాటు ఆర్థిక సహాయం అందజేసారు. ఈ సందర్బంగా హెూప్ సభ్యులు మాట్లాడుతూ... ప్రతీ నెల చిట్టి వీరబాబు కుంటుంబానికి నిత్యావసర వస్తువులు అందజేస్తామని తెలిపారు.

## బాల కార్మిక వ్యవస్థ రూపుమాపుటకు క్షేత్రస్థాయిలో చర్యలు -జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి.



తూర్పుగోదావరి జిల్లా (రాజమండ్రి)అక్టోబర్ 22..నిజం చెపుతాం న్యూస్..

బాల కార్మిక వ్యవస్థ లేకుండా చూడాలని, అందుకోసం క్షేత్ర స్థాయిలో దుర్బలమైన ప్రాంతాల పై మరింతగా అప్రమత్తంగా వ్యవహరించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్, టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ పి ప్రశాంతి ఆదేశించారు.

మంగళవారం సాయంత్రం కలెక్టర్ ఛాంబర్ లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటి చైర్మన్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ, ఆర్థిక, సామాజిక నేపథ్యం కారణంగా సమాజంలో నేడు బాల కార్మిక వ్యవస్థ అంతర్లీనంగా ఉందని, బాల కార్మికులు లేకుండా చూడడంలో మరింత జాగృతితో కమిటి సభ్యులు పనితీరు చూపాల్సి ఉందన్నారు. ప్రజలను ఆమేరకు చైతన్యం కలిగించే కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సమాజంలో ఎంత జాగృతి తో కూడిన కార్యక్రమాలు నిర్వహించినా ఇంకా బాల కార్మిక వ్యవస్థ ఉందన్నారు. ప్రధాన కూడళ్ళలో బిక్షటన, చేపల చెరువులు, హెూటల్స్, జాతీయ రహదారి లోని డాబాలు, కంపెనీల్లో, మెకానిక్ షెడ్స్, ఇటుక బట్టీలు తదితర ప్రాంతాల్లో బాల కార్మికులు పని చేస్తున్నట్లు అనేక సందర్భాల్లో గమనించడం జరిగిందన్నారు. అటువంటి చోట్ల బాల కార్మికులు పునరావృత్తం కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. పలు సందర్భాల్లో గుర్తించిన దుర్బలమైన ప్రాంతాల్లో సి సి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలని సంబంధిత యాజమాన్యాలకు ఆదేశాలు జారీ చేయాలన్నారు. నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించి, తగిన విజిలెన్స్ చేపట్టాల్సి ఉందన్నారు. బాల కార్మికులును గుర్తించిన సమయంలొ ఆయా రోజుల్లో కమిటీ సభ్యులు సమావేశమై భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పై దృష్టి పెట్టాలని పేర్కొన్నారు. పిల్లల రక్షణ కమిటీ అధ్వర్యంలో వైద్య అధికారుల సమక్షంలో వైద్య పరీక్షలు చేయించాలని పేర్కొన్నారు. ఇప్పటికే పోలీసుల ఆధ్వర్యంలో ప్రధాన కూడళ్లు ఇతర ప్రధాన ప్రాంతాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసి భద్రత కోసం నిఘా పెట్టడం జరిగిందని, అటువంటి సందర్భాల్లో బాల కార్మికులు ఉండడం తమ దృష్టికి రావడం జరిగిందన్నారు. వాటి వివరాలు పోలీసులు అందచేస్తారని, ఆయా ప్రాంతాలలో ప్రత్యేక తనిఖీలు తరచుగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. విజిలెన్స్ సాధారణ తనిఖీలా కాకుండా ఫలవంతంగా ఉండాలనీ కలెక్టర్ పేర్కొన్నారు.14 ఏళ్లు వయస్సు నిండని బాల కార్మికులు వివిధ పని చేస్తున్నట్లు గానీ భిక్షాటన చేస్తునట్లు గానీ ప్రజల దృష్టికి వొస్తే వెంటనే జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకుని రావాల్సి ఉందనీ జిల్లా కార్మిక శాఖ సహాయ లేబర్ కమిషనర్ బి ఎస్ ఎమ్ వలి తెలిపారు. ఇందుకోసం

94925 55064 ,949255 55065 , 94925 55066 , 94925 55067 నంబర్ల కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యత పాటించడం జరుగుతుందని తెలియ చేశారు.సమన్వయ కర్త, సహాయ కార్మిక కమిషనర్ బి.ఎస్.ఎం.వల్లి, శిశు సంక్షేమ కమిటీ చైర్మన్ పి. సూర్య ప్రభావతు,ఆర్ ఎం సి డిప్యూటీ కమిషనర్ రమణ, డిప్యూటీ డిఎంహెచ్ఓ డా జె..సంధ్య, ఎస్ఎస్ఎ అధికారి డి.ఎస్తేర్ రాణి, జిల్లా ప్రొబేషనరీ అధికారి జె.ప్రసాద్, డిఎల్ఎస్ఎ ప్రతినిధి బి.వీర్రాజు, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్, కుం.జి.స్వాతి. , ఎస్ ఐ ఎల్.కనక రాజు, సహాయ కార్మిక అధికారులు ఇతర కమిటి సభ్యులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# చందుర్తి పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా విద్యాధికారి



చందుర్తి, అక్టోబర్ 22(నిజం చెపుతాం) చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలను జిల్లా విద్యాధికారి ఏ.రమేష్ కుమార్ మంగళవారం రోజున ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉపాధ్యాయుల హాజరు మరియు విద్యార్థుల హాజరును అడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన పనితీరును పరిశీలించి మెనూ ప్రకారం ప్రతిరోజు పిల్లలకు పౌష్టికాహారం అందించాలని మధ్యాహ్న భోజన కార్మికులకు సూచించారు. సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్ష రాస్తున్న విద్యార్థిని విద్యార్థులను పరిశీలించి పరీక్షలకు పిల్లలను సన్నద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. వారి వెంట చందుర్తి మండల విద్యాధికారి వినయ్ కుమార్ గారు ఉన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వేముల సుజాత,ఉపాధ్యాయులు గుర్రం బాలకిషన్ కొ,త్తూరు శ్రీధర్, రాకం రవికుమార్,కపిల్ల నరేష్ మరియు విద్యార్థిని విద్యార్థులు ఉన్నారు.

# నిరుద్యోగ యువత ఉపాధి,ఉద్యోగ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

సిరిసిల్ల, అక్టోబర్ 23(నిజం చెపుతాం)జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై రెండు నెలల పాటు ఇవ్వనున్న ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ యువతకు మంగళవారం రోజున సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో శిక్షణ కార్యక్రమంను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ....యువత ఉద్యోగ అవకాశాలని అందిపుచుకోవాలని,కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని, యువత ఖాళీగా ఉండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా, వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులవుతుందని, వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని పిలుపునిచ్చారు.జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎన్.జీ.వోస్ సంస్థ సహకారంతో రెండు నెలల ఉచిత వసతి భోజనం సదుపాయంతో సీసీటీవీ ఇన్స్టాలైజేషన్ , సాఫ్ట్ స్కిల్స్, బేసిక్ కంప్యూటర్ పై ఉచిత శిక్షణ కోసం దరఖాస్తు చేసుకున్న 25 మందికి ఈ రోజు శిక్షణ ప్రారంభించడం జరిగిందని,రెండు నెలల పాటు ఇవ్వనున్న శిక్షణ సద్వినియోగం చేసుకోవాలని శిక్షణ అనంతరం హైదరాబాద్, కరీంనగర్, వరంగల్ వంటి నగరాలలో ఉపాధి అవకాశాలు కల్పించడంతో పాటుగా స్వతహాగా పెట్టుకునేవారికి రుణాల కోసం సంబంధిత బ్యాంకుల సహాయంతో అనుసంధానం చేయడం జరుగుతుందని ఎస్పీ గారు తెలిపారు.ఎస్పీ వెంట చందుర్తి సి.ఐ వెంకటేశ్వర్లు, రూరల్ సి.ఐ మొగిలి, ఎన్. జీ. ఓస్ సంస్థ అధికారులు ఉన్నారు.




# పాఠశాల,కళాశాల,గురుకుల హాస్టల్స్ లలో ఫిర్యాదు బాక్స్ ఏర్పాటు చేయాలి

## - ఏబీవీపీ రాష్ట హాస్టల్స్ కన్వీనర్ మారావేణి రంజిత్



సిరిసిల్ల, అక్టోబర్ 22(నిజం చెపుతాం)పాఠశాల, కళాశాల, గురుకుల హాస్టల్స్ లలో పిర్యాదు బాక్స్ లను ఏర్పాటు చేసి నిరంతరం నిఘా ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్,జిల్లా ఎస్పీ గారికి ఏబీవీపీ ఆధ్వర్యంలో వినతిపత్రం మంగళవారం రోజున అందజేశారు.ఈ సందర్భంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్ మాట్లాడుతు రాజన్న సిరిసిల్ల జిల్లాలో తరచు అనేక సంఘటనల వల్ల విద్యార్థులు వేధింపులకు గురవుతున్నారు. ఈ విషయం పైన జిల్లాలో జరుగుతున్న వేధింపుల పైన కఠిన చర్యలు తీసుకోగలరు. దీనికి ముమ్మాటికీ డి ఈ ఓ గారి నిర్లక్ష్యమే కారణమని వెంటనే డిఇవో సస్పెండ్ చేయాలనీ డిమాండ్ చేశారు. డి ఇ వో తన కార్యాలయం నుండి కదలడం లేదని,ఎలాంటి తనిఖీ లు చేపట్టడం లేదని గతంలో అనేక విద్యార్థుల సమస్యలపైన ఫిర్యాదు చేసిన డి ఈ ఓ పట్టించుకోలేదని మండిపడ్డారు.పలు ప్రైవేట్ స్కూళ్ల నుండి డబ్బులు తీసుకున్నట్టు ఆరోపణలు ఉన్నాయని వెంటనే డి ఇ వో పై సరైన విచారణ దర్యాప్తు జరిపి చర్యలు తీసుకోని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని అలాగే జిల్లాలో ప్రభుత్వ పాఠశాల లో కనీస మౌలిక వసతులు లేక ఇబ్బందులకు గురవుతున్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుకూలంగా టీచర్స్ లేక చదువుకు దూరం అవుతున్నారు. టీచర్ ల కొరత తీర్చాలని .మరియు గర్ల్స్ గురుకుల హాస్టల్స్ లో కూడా నిఘా పెట్టాలని,వారికీ నాణ్యమైన ఆహారం అందడం లేదని వారికీ నాణ్యమైన ఆహారం అందించాలని కోరారు.విద్యార్థినిలా రక్షణ ప్రతి స్కూల్ హాస్టల్స్ గురుకులల్లో కళాశాల లో ఫిర్యాదు బాక్స్ లను ఏర్పాటు చేయాలనీ కోరారు.ప్రతి నెల పాఠశాలలతో పాటు గురుకులాల్లో తనిఖీ లు చేయాలనీ కొరరు. ఈ సందర్బంగా ఏబీవీపీ రాష్ట్ర హాస్టల్స్ కన్వీనర్ మారవేణి రంజిత్ కుమార్,జిల్లా కన్వీనర్ లోపెల్లి రాజు రావు, లా ఫోరమ్ విభాగ్ కన్వీనర్ సమానపల్లి ప్రశాంత్,టౌన్ సెక్రటరీ ఎలాగందుల శ్రీనివాస్, పూజం కార్తీక్,నవీన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ సస్పెండ్

## - ఉత్తర్వులు జారీ చేసిన డీఈఓ



రాజన్న సిరిసిల్ల, అక్టోబర్ 22, (నిజం చెపుతాం)స్కూల్లో విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించిన టీచర్ ను డీఈఓ సస్పెండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతా నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పలువురు విద్యార్థినులతో స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ అసభ్యంగా ప్రవర్తించారనే ఆరోపణలు వచ్చాయి. దీనిపై విచారణ చేయాలని పలువురు ఉపాద్యాయులతో డీ ఈఓ రమేష్ కుమార్ కమిటీని వేశారు. వారి స్కూల్లో విచారణ చేపట్టగా, స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయుడు నరేందర్ పలువురు విద్యార్థినులతో అసభ్యంగా ప్రవర్తించాడని తేలింది. దీంతో సదరు ఉపాధ్యాయుడిని డీఈఓ సస్పెండ్ చేస్తూ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు జిల్లాను వదిలి వెళ్ళవద్దని స్పష్టం చేశారు.

# దివికేగిన అమృతమూర్తి డాక్టర్ సుదర్శన నాయుడుకి అశ్రునివాళ్లు

హుజూర్నగర్ అక్టోబర్ 22 (నిజం చెపుతాం)కాలం కొన్ని గుర్తులని చె రపలేదు . కొన్నింటిని మరుగు పరచలేదు . కాలం మాన్పలేనిది మీతో గడిపిన జ్ఞాపకం . ప్రజా వైద్యులు గా వై ద్యో నారాయణ హరి 'అన్న నానుడికి అసలు సీసలు నిదర్శనం మీరు . దాదాపు 20 సంవత్సరాల పాటు ఈ ప్రాంతంతో ఇక్కడి మనసులతో మమేకమై మీరందించిన వైద్య సేవలు శ్లాగనీయం . ధన్వంతరి వారసులుగా ధరణిలోని దేవతలుగా బాధపడే అనేకమందికి స్వస్థతను చేకూర్చి 'వారికి ధైర్యాన్ని ,భరోసాన్ని , జీవితంపైఆశని కల్పించి ప్రాణదాతలుగా నిలిచిన మీరు మందులతో ఒకవైపు , మంచి మాటలతో మరోవైపు , మీ మంచి మనస్తత్వంతో అందరికీ మీరందించిన అమృత తుల్యమైన వైద్య సేవలగురించి ఎంత చెప్పినా తక్కువే . రోగిపై జాలిపడు కానీ రోగం పై జాలి పడవద్దు అంటుంది వైద్యశాస్త్రం . లింగగిరి రోడ్డుకు రాగానే సుదర్శన నాయుడు గారు ఉంటారన్నది ఇక్కడి ప్రజల విశ్వాసం . అనేకమందిని ఆ సుదర్శన చక్రంలా కాపాడిన మీరు ఇలా అర్ధాంతరంగా 'మహాభినిష్క్రమణం కావించటం నమ్మలేని నిజం లా ఉంది . ఎంతోమంది కొన ఊపిరులకు ఊపిరిలూదిన మీ వైద్యం ను దానికి మించిన మీ చిరు దరహాసపు పలకరింపు సగం జబ్బులు తగ్గించేది .మంచితనం ,మానవత్వం , ప్రేమాభిమానాలు , కలగలిసిపోయిన మీరు ప్రజా వైద్యులు . ఈ ప్రాంతాల్లో డాక్టర్ సుదర్శన నాయుడు ఒక ఐకాన్ . ఇందరి మనుషులలో సుస్థిర స్థానం సంపాదించుకున్న మీరు భౌతికంగా దూరమైన మా ఆలోచనలు సదా జీవించే . ఉంటారు . మీకు సమర్పిస్తున్న కన్నీటి నివాళి .



# ప్రారంభానికి పీ.హెచ్.సీ సిద్ధం చేయాలి

## - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా
## - చందుర్తి పీ.హెచ్.సీ నూతన భవన పనుల పరిశీలన
## - రుద్రంగి కే.జీ.బీ.వీ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

చందుర్తి, అక్టోబర్ 22(నిజం చెపుతాం )చందుర్తి మండల కేంద్రంలో పీ హెచ్ సీ నూతన భవన తుది దశ పనులు పూర్తి చేసి, ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. చందుర్తిలో రూ.1 కోటి 56 లక్షలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణ పనులను రోడ్స్ అండ్ బిల్డింగ్ శాఖ ఆధ్వర్యంలో చేపట్టగా, కలెక్టర్ మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవనంలోని అన్ని గదులు, ఆవరణను పరిశీలించారు. దవాఖాన ఆవరణను మొత్తం శుభ్రం చేయించాలని ఎంపీడీఓను ఆదేశించారు. అనంతరం కలెక్టర్



మాట్లాడారు. భవనంలో తుది దశ పనులను త్వరగా పూర్తి చేసి, ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని పేర్కొన్నారు. పాత భవనం నుంచి నూతన భవనంలోకి వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకోవాలని వైద్యాధికారి సంపత్ కు సూచించారు.

### విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలి...

విద్యార్థుల పై ప్రత్యేక దృష్టి సారించాలని టీచర్లను కలెక్టర్ ఆదేశించారు. రుద్రంగిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదిలో విద్యార్థులతో మాట్లాడారు. వారిని వివిధ సబ్జెక్టుల్లో ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. అనంతరం కిచెన్, స్టోర్ రూం పరిశీలించారు. ఈరోజు మెనూ ప్రకారం ఏ ఏ ఆహార పదార్థాలు సిద్ధం చేస్తున్నారో తనిఖీ చేశారు. విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, వారు అన్ని రంగాల్లో రాణించేలా తీర్చిదిద్దాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యాలయానికి ప్రహరీ నిర్మించాలని కలెక్టర్ కు విద్యాలయం బాధ్యులు విన్నవించారు. ఈ పర్యటనలో ఆర్ అండ్ బీ డీఈ శాంతయ్య, డీఈఓ రమేష్ కుమార్, టీచర్ వనిత తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తించిన కీచక ఉపాధ్యాయులపై పోక్సో కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలి

## - ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గీతనగర్ పాఠశాల ముందు ధర్నా, అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసిన నాయకులు
## - భవిష్యత్ లో ఇలాంటి సంఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలి
## - ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్

సిరిసిల్ల, అక్టోబర్ 22(నిజం చెపుతాం)భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని గీతా నగర్ హై స్కూల్లో నరేందర్ అని కీచక ఉపాధ్యాయుడు విద్యార్థినిలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని వెంటనే అతనిపై పోక్సో కేసు నమోదు చేసి ,సస్పెండ్ చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పాఠశాల ముందు ధర్నా నిర్వహించి అనంతరం జిల్లా కలెక్టర్ ని కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ గౌరవప్రదమైనటువంటి ఉపాధ్యాయ వృత్తిలో ఉంది సమాజానికి మంచి చెడులు నేర్పించాల్సినటువంటి గురువే విద్యార్థినిల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తూ ఇబ్బందులకు గురి చేయడం ఉపాధ్యాయ వృత్తికే చెడ్డ పేరు తీసుకొస్తుందని అన్నారు. వెంటనే ఇలాంటి కీచక ఉపాధ్యాయునిపై ఫోక్సో కేసు నమోదు చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.ఇట్టి విషయాన్ని 15 రోజుల క్రితమే ప్రధానోపాధ్యాయురాలికి విద్యార్థులు చెప్పిన విషయం బయటకు రాకుండా చేసి విద్యార్థినిలను భయభ్రాంతులకు గురిచేసిన ప్రధానోపాధ్యాయురాలిపై శాఖ పరమైన చర్యలు తీసుకొని భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో తరచు ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయని బయటకు వచ్చేటివి కొన్నైతే బయటకు రానివి చాలా సంఘటనలు జిల్లాలో ఉన్నాయని వెంటనే జిల్లా విద్యాశాఖ అధికారులు, షీ టీం పోలీసు అధికారులు, ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి అవగాహన కార్యక్రమాలు చేయాలని అన్నారు.ఉపాధ్యాయ వృత్తికి చెడ్డ పేరు తీసుకొస్తున్న ఉపాధ్యాయులపై నిఘా పెట్టాలని అన్నారు.ఈ కార్యక్రమంలో




ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, నాయకులు సాయి భరత్, శివ, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఏసీబీ కి చిక్కిన అవినీతి తిమింగలం

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 22( నిజం చెపుతాం) మున్సిపాలిటీలో వర్క్ కాంట్రాక్టర్ గా పనిచేస్తున్న( గోప్యత) గత ఎనిమిది నెలల క్రితం 2 3 4 7 గల వార్డులో డ్రైనేజీ సిసి రోడ్లు వర్క్ పని కోసం ఒక్క యూనిట్కు 83 930 రూపాయలు గా నిర్ణయించి చేసిన పనికి గాని మొత్తం 4 యూనిట్లకు కలిపి 3,35,000 రూపాయలు బిల్లు కోసం రిలీజ్ అమౌంట్ కోసం రిలీజ్ అమౌంట్ కోసం కమిషనర్ చెక్కు అడుగగా 25000 రూపాయలు లంచం కావాలి అని అడగగా 20000 రూపాయలు గా నిర్ణయించి ఇస్తానని ఒప్పందం జరిగినది అలాగే బాధిత కాంట్రాక్టర్ గత ఎనిమిది నెలల క్రితం నుండి అట్టి డబ్బులు వేరే వారితో ఇంట్రెస్ట్ గా 100 కు 3 రూపాయలు తెచ్చుకొని ఎనిమిది వర్క్ పూర్తి చేయడం జరిగినది కానీ 8 నెలల నుండి బిల్లు చేయక తెచ్చిన డబ్బులకు గాను ఇంట్రెస్ట్ ఎక్కువై ఎంతో కలత చెంది ఏసీబీ వారిని ఆశ్రయించడం జరిగినది దీనికిగాను ఈసీబీలో ఇంచార్జి డీఎస్పీగా పనిచేస్తున్న బి శ్రీకృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో కాంట్రాక్టర్కు డబ్బులు ఇచ్చి ఇవ్వాళ పక్క ప్లాన్ ప్రకారం



మధ్యాహ్నం 12 గంటలకు డబ్బులు ఇవ్వగా రెడ్ హ్యాండెడ్ గా పట్టుకోవడం జరిగినది ఎవరైనా అధికారులు ఇలా ఎప్పుడైనా లంచం అడిగిన 1064 ను ఆశ్రయించగలరని తెలియజేశారు.

# చట్టాలపై అవగాహన కలిగిస్తున్న వి.రజని కార్యదర్శి,జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం) 22వ తేది అక్టోబర్ 2024 నాడు తెలంగాణ సాంఘిక సంక్షేమ మహిళా డిగ్రీ కళాశాల,నాగవరం నందు వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సధస్సు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిది గా వి.రజని కార్యదర్శి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ,వనపర్తి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పోక్సో చట్టం 2012 నేరాల నుండి పిల్లల రక్షణ చట్టం, ఈ చట్టం ద్వారా నేరం రుజువైతే గరిష్టంగా కఠిన కారాగార శిక్ష పది సంవత్సరాలు మరియు జరిమానా కూడా ఉంటుంది అన్నారు, బాల్య వివాహ నిరోధక చట్టం



గురించి నేరం రుజువైతే ఒక లక్ష జరిమానా రెండు సంవత్సరాల జైలు శిక్ష అన్నారు.దేశవ్యాప్తంగా ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉండే విధంగా నల్సా టోల్ ఫ్రీ నెంబర్.15100 ఉపయోగించుకోవాలని తెలిపారు అదేవిధంగా అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ ఎం.శ్రీదేవి మాట్లాడుతూ సైబర్ క్రైమ్స్ అంటే ఆన్లైన్ ద్వారా ( మొబైల్లో ) ఏ విధమైన పనులు చేయకూడదు అని,ఒకవేళ సైబర్ క్రైమ్ జరిగితే వాటిని టోల్ ఫ్రీ నెంబర్ 1930 ద్వారా నమోదు చేసుకోవొచ్చు అన్నారు.ఈ కార్యక్రమంలోకళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ హాలీమా బేగం %డ% సిబ్బంది మరియు డి ఎల్ ఎస్ ఏ సిబ్బంది పాల్గొన్నారు.

# కల్వకుర్తిలో జె.ఎన్ యూత్ ఆధ్వర్యంలో ఘనంగా గ్యార్వీ పండుగ వేడుకలు

కల్వకుర్తి ప్రతినిధి సిద్ధిక్ అక్టోబర్ 22 ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని షైక్ గల్లీ పరిధిలోని జెఎన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జె ఎన్ యూత్ యువకులు ఘనంగా గార్వి జండా ఎగరవేసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా అన్ని దానాలలో కెళ్ళ గొప్ప దానం అన్నదానమని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం,సీఐ నాగార్జున,పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు పేర్కొన్నారు. గ్యార్వీ పండుగ ప ు ర స్క రి ం చ ు కొ ని మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని జెఎన్ యూత్ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం,సీఐ నాగార్జున,పట్టణ మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్యార్వీ మాసంలో ముస్లీం సోదరులు కుల మతాలకతీతంగా పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అంతకంటే ముందు జేఎన్ యూత్ సభ్యులు కూరగాయల మార్కెట్ రోడ్డు నుండి భారీ ర్యాలీతో పట్టణంలోని మహబూబ్ సుభాని దర్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్,ఎస్సై మాధవరెడ్డి,కౌన్సిలర్లు షానవాజ్ ఖాన్,షేక్ ఏజాస్, మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ రెడ్డి, ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు అబ్దుల్ సత్తార్,నాయకులుమసూద్,రేష్మబేగం,ఖాదర్,జమ్ములశ్రీకాంత్,సంతుయాదవ్,జేఎన్యూత్సభ్యులుజహీర్,సాజిద్,మహమూద్,ఇంతియాజ్,సల్లు,ఇలియాస్,ఫిరోజ్,సొహెల్, అన్వర్, షారు,రియాజ్,షఫీ,తదితరులు పాల్గొన్నారు.







## వనపర్తి పట్టణ ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన బి,హరి ప్రసాద్




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం)మంగళవారం రోజు వనపర్తి పట్టణ ఎస్సైగా బి,హరిప్రసాద్ పదవి బాధ్యతలు స్వీకరించారు. సోమవారం రోజు వనపర్తి ఎస్సై బి,హరి ప్రసాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు హరి ప్రసాద్ వనపర్తి జిల్లా గోపాల్పేట్ పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ వనపర్తికి బదిలీపై వచ్చారు. వనపర్తి పట్టణ ఎస్సైగా పనిచేసిన జయన్న నాగర్ కర్నూల్ జిల్లా సిసిఎస్ ఎస్సైగా బదిలీపై వెళ్ళారు. శాంతిభద్రతల పరిరక్షణకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆయన ప్రజలను కోరారు.

## వనపర్తి సీఐగా పదవి భాధ్యతలు చేపట్టిన మద్దెల క్రిష్ణ




ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం)మంగళవారం రోజు వనపర్తి సీఐగా మద్దెల క్రిష్ణ పదవి బాధ్యతలు స్వీకరించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసారు. క్రిష్ణ హైదరాబాద్ లో సిఐడి ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తూ వనపర్తికి బదిలీపై వచ్చారు. వనపర్తి సిఐ గా పనిచేసిన నాగభూషణ్ రావు హైదరాబాదుకు బదిలీపై వెళ్ళారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. నీతి నిజాయితీ గా విధులు నిర్వహిస్తూ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సేవలందించాలని బాధ్యతయుతంగా విధులు నిర్వహించడంతో పాటు ప్రజలు పోలీసులపై పెట్టుకున్న నమ్మకానికి తగ్గట్లుగా విధులు నిర్వర్తించాలని సీఐ కి ఎస్పీ సూచించారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం



మాడ్గుల అక్టోబర్ 22 (నిజం చెపుతాం): మాడ్గుల మండలంలోని నాగిళ్ళ గ్రామానికి చెందిన గుంటి కాడి హంసమ్మ అనారోగ్యంతో బాధపడుతు మృతిచెందిన విషయం స్థానిక బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న తలకొండపల్లి మాజీ జడ్పిటిసి,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ట్రస్ట్ నుంచి మృతుని కుటుంబానికి 3000 రూపాయలు పంపించగా స్థానిక బిఆర్ఎస్ నాయకులు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సాటు మహేష్, వడ్డేమోని శేఖర్,పాలకూర్ల రాజు, బండ శ్రీనివాస్, గుంటి గుంటి కాడి పాండు,వడ్డెమోని శ్రీను, రాములు, ఉడతల లింగం, సాటు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ జాబితాలో జరిగిన తప్పిదాలపై ఎన్నికల కమిషనర్ ఫిర్యాదు

మాడ్గుల అక్టోబర్ 22(నిజం చెపుతాం): మండల పరిధిలోని ఇర్విన్ గ్రామ పంచాయతీలోని దిల్ వార్ ఖాన్ పల్లి 11 వార్డులోని ఓటర్ జాబితాను సంబంధిత అధికారులు తన ఇష్టానుసారంగా తయారు చేశారని గ్రామస్తులు సెక్రటేరియట్ లో ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్టు ఎన్నమల్ల గోవర్ధన్ తెలిపారు. ఈ విషయంపై గ్రామస్థాయి మండల స్థాయిలో పలుమార్లు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేకపోవడంతో సోమవారం ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి సంబంధిత అధికారులు మేల్కొని ఓటరు జాబితాలో జరిగిన తప్పిదాలను సరి చేయాలని ఎన్నికల కమిషనర్ కు ఫిర్యాదు చేసినట్టు వారు వివరించారు. ఈ కార్యక్రమంలోబావాజీ వెంకటేష్, పగడాల వెంకటయ్య (ధర్మ తేజ ), శివ తదితరులు వినతిపత్రం అందజేసిన వారిలో ఉన్నారు.

## రేపు రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### - ఏఐఎస్ఎఫ్ షాద్నగర్ ఇంచార్జ్ ఆకాష్ నాయక్




షాద్ నగర్ నిజం చెపుతాం అక్టోబర్ 22నేడు అఖిల భారత విద్యార్థి సమైఖ్య ఆధ్వర్యంలో షాద్ నగర్ లోని ముఖ్య నాయకుల సమావేశంలో నిర్వహించడం జరిగింది. రేపు అనగా 23-10-24 బుధవారం న రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జిల్లాలలోని కలెక్టరేట్ ల ముట్టడి కార్యక్రమము నిర్వహించడం జరిగింది అందులో భాగముగా రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది షాద్ నగర్ తరుపున 500 మంది విద్యార్థుల ఆధ్వర్యంలోని భారీ ధర్నా నిర్వహించడం జరుగుతుంది విద్యార్థి సమస్యల పట్ల కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం నోరు మెదపకుండా ఉండడం సిగ్గుచేటు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి పది నెలలు కావస్తున్న ఇప్పటికీ విద్యాశాఖ మంత్రిని కేటాయించకపోవడం చాలా దారుణం అలాగే పెండింగ్లో 800 కోట్ల బకాయిలో ఉన్న స్కాలర్షిప్లు, ఫీజు రివర్స్మెంట్ వెంటనే విడుదల చేసే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే విద్యారంగానికి సంబంధించిన ప్రతి సమస్యపై ప్రభుత్వం స్పందించి పేద విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా ప్రభుత్వం హామీ ఇవ్వాలని డిమాండ

## శేర్ పల్లి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం

### - వనపర్తి ఎమ్మెల్యే మేఘా రెడ్డి

ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బ్యూరో అక్టోబర్ 22 (నిజం చెపుతాం)అదనపు గదుల నిర్మాణాన్ని తక్షణమే చేపట్టాలంటూ ఆదేశించిన ఎమ్మెల్యేయువత అనుకుంటే ఏదైనా సాధ్యమవుతుంది. దాతల సహకారం ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుంది. శ్రీరంగాపురం మండలం శేరుపల్లి గ్రామ ప్రాథమిక పాఠశాలను అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని వనపర్తి ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామస్తుడు అయినటువంటి నాగరాజు తన సొంత నిధులతో పాఠశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధ జల కేంద్రాన్ని మంగళవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామస్తులు డప్పు వాయిద్యాల మధ్యన బాణాసంచా కాల్చుతూ రకరకాల పూల వర్షాన్ని కురిపించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ,దాన గుణం ఉన్న వ్యక్తులు గ్రామ అభివృద్ధి కాంక్షించే యువకులు ఉన్న గ్రామం ఎప్పటికైనా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. పాఠశాలలో సరైన గదులు లేకపోవడం వల్ల విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన ఎమ్మెల్యే అత్యవసరంగా రెండు గదులను వెంటనే నిర్మించాలని అందుకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు తాను చేస్తానని గ్రామస్తులు సూచించారు. విద్యాభివృద్ధికి పెద్దపీట వేసిందని ఈ క్రమంలోనే "యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ ఎడ్యుకేషనల్ హబ్బు" శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో అంగన్వాడి కేంద్రాలను బలోపేతం చేసి మూడవ తరగతి నుంచి డిగ్రీ వరకు అత్యుత్తమ విద్యను అందించేందుకు ఈ ఎడ్యుకేషనల్ హబ్బులు ఉపయోగపడతాయని ఆయన వివరించారు. మహిళా సంఘాల బలోపేతం కోసం ఇప్పటికే అన్ని రకాల చర్యలు చేపట్టిందని పాఠశాల విద్యార్థులకు దుస్తుల తయారీ ఆర్టీసీ బస్సులు కొనుగోలు మహిళా సంఘాల భాగస్వామ్యం లాంటి అనేక చర్యలు చేపట్టి తెలంగాణలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే దిశగా కాంగ్రెస్ సర్కారు ముందుకెళ్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సిద్ధని డీజిల్ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన నాగరాజును ఆయన ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా గ్రామస్తులకు సైతం తాగునీటి శుద్ధ జలాన్ని అందించేందుకు సహకరిస్తానని ముందుకు వచ్చిన ఆయనను ఎమ్మెల్యే సన్మానించారు. యువకులు ముందుకు వచ్చి గ్రామంలో మూకుమ్మడి శ్రమదాన కార్యక్రమాలు చేపట్టి గ్రామాన్ని పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని దాంతో గ్రామానికి అత్యుత్తమ పురస్కారాలు చేత లభిస్తాయని ఆయన యువకులకు సూచించారు. కన్న తల్లిదండ్రులను జన్మనిచ్చిన గ్రామాన్ని ఎప్పుడు కూడా మరువకూడదని ప్రపంచంలో ఎక్కడికి వెళ్లిన మన చిరునామా జన్మనిచ్చిన గ్రామమే అవుతుందని గ్రామానికి ప్రతి ఒక్కరు తమ వంతు సహాయ సహకారాలు అందించేలా ఉండాలని ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామంలోని



పాఠశాల అభివృద్ధికి పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థుల సహాయ సహకారాలు ఉండాలని తనవంతు సహాయ సహకారాలు ఎప్పటికి అందిస్తానని ఎమ్మెల్యే గ్రామస్తులకు సూచించారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు భారతి, ఎంపీడీవో రవి నారాయణ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, మండల నాయకులు శ్రీహరి రాజు,బీరం రాజశేఖర్ రెడ్డి గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న టీయూడబ్ల్యూజే

## శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశంలో జర్నలిస్టు నాయకులు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 ( నిజం చెపుతాం ) : - టీ ఎస్ యూడబ్లూజేయు నుండి టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు శేరిలింగంపల్లి జర్నలిస్టులు. తెలంగాణ జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్న యూనియన్ టీయూడబ్ల్యూజే అని యూనియన్ రాష్ట్ర, జిల్లా నాయకులు అభిప్రాయపడ్డారు. టీయూడబ్ల్యూజే అధ్యక్షుడు, మీడియా అకాడమీ మాజీ చైర్మన్ అల్లం నారాయణ ఆధ్వర్యంలో గతంలో ప్రభుత్వం నుంచి భారీ ఎత్తున నిధులను తీసుకువచ్చి జర్నలిస్టుల సంక్షేమం కోసం వెచ్చించిన ఘనత టియుడబ్ల్యూజేదని అన్నారు. శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ సర్వసభ్య సమావేశాన్ని మంగళవారం నియోజకవర్గ పరిధిలోని చందానగర్ లో నిర్వహించారు. చందానగర్ లోని పీజెఆర్ స్టేడియంలో నిర్వహించిన ఈ సమావేశానికి టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి పైళ్ల విట్టల్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సాగర్, ఉపాధ్యక్షుడు గంట్ల రాజిరెడ్డి, శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ సాగర్ లు హాజరయ్యారు. శేరిలింగంపల్లి మండల పరిధిలోని దాదాపు 120 మంది జర్నలిస్టులు పాల్గొన్న ఈ సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ జర్నలిస్టులను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వాములను చేసి రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన ఘనత టియుడబ్ల్యుజేదని అన్నారు. రాష్ట్ర ఏర్పాటు అనంతరం మీడియా అకాడమీ చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన టీయూడబ్ల్యుజే అధ్యక్షుడు అల్లం నారాయణ సారథ్యంలో జర్నలిస్టుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న అక్రిడేషన్ కార్డుల కంటే రాష్ట్ర ప్రత్యేక రాష్ట్రంలో రెండింతల కార్డులను జారీ చేయించిన ఘనత టీయూడబ్ల్యుజెదని అన్నారు. జర్నలిస్టుల ఆరోగ్యానికి ప్రాధాన్యతనిస్తూ ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా హెల్త్ కార్డులను సాధించిన విషయాన్ని గుర్తు చేశారు. టీయూడబ్ల్యూజేను విమర్శించే ఇతర యూనియన్లు ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయి నిధులను రాబట్టాలని సవాలు విసిరారు. శేరిలింగంపల్లి మండల పరిధిలో దశాబ్దాలుగా జర్నలిస్టులు ఎదురుచూస్తున్న సొంతింటి కలను సాకారం చేసేందుకు ముందుకు వచ్చిన టియుడబ్ల్యూజే, అందుకు అనుగుణంగా నియోజకవర్గ ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ సహకారంతో గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు చందానగర్ లోని సర్వేనెంబర్ 174లో ఒక ఎకరం స్థలాన్ని మంజూరు చేయించుకున్న విషయాన్ని గుర్తు చేశారు. దీంతోపాటు ఈ భూమి పక్కనే ఉన్న సర్వే నెంబర్ 152లోని మరో 1 ఎకరం స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కేటాయించాలని టియుడబ్ల్యూజే తీవ్ర ప్రయత్నాలు చేస్తుందన్నారు. ఇందులో భాగంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీకి గత ఫిబ్రవరిలో వినతి పత్రం సమర్పించి సదరు స్థలం కోసం క్రమం తప్పకుండా ఎమ్మెల్యే, అధికారులు, ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకు వెళుతున్నామని అన్నారు. శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, ప్రభుత్వ పెద్దలు, అధికారుల సహకారంతో త్వరలోనే జర్నలిస్టుల సొంతింటి కలను పూర్తిస్థాయిలో సహకారం చేసుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. టీయూడబ్ల్యూజే లో చేరిన పలువురు సీనియర్ జర్నలిస్టులు..ఈ సందర్భంగా పలువురు శేరిలింగంపల్లి సీనియర్ జర్నలిస్టులు టివిస్ యుడబ్ల్యూజే నుండి టియుడబ్ల్యూజేలో చేరారు. రాష్ట్ర, జిల్లా నాయకుల సమక్షంలో టీవీస్ యు డబ్ల్యూజే ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షుడు కే శ్రీనివాస్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి అశోక్ యాదవ్, జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణ, ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు మల్లేష్ తదితరులు టీయూడబ్ల్యూజేలో చేరారు. ఈ సందర్భంగా కొత్తగా యూనియన్ లో చేరిన వారిని శాలువాలతో ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి మెట్టు జగన్ రెడ్డి, టెంజు సలహాదారుడు రవీందర్ రెడ్డి, ప్రెస్ క్లబ్ మాజీ ప్రధాన కార్యదర్శి వినయ్ కుమార్, కోశాధికారి లక్ష్మీనారాయణ, ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, సురేష్, ఖదీర్, రాజు, టెంజు అధ్యక్షుడు పి.సాగర్ గౌడ్,ప్రధాన కార్యదర్శి కె. కిషోర్ కుమార్, ప్రధాన సలహాదారులు ఎంఎం బేగ్, మారుతి కుమార్, సహాయ కార్యదర్శులు ఎల్లేష్, రాజేష్





గౌడ్, మల్లేష్ గౌడ్, అనిల్ కుమార్, రాజేష్ లతో పాటు జర్నలిస్టులు సుధాకర్, సతీష్ కుమార్, కృష్ణ సాగర్,రాజు సాగర్, కృష్ణ, ప్రభాకర్ రెడ్డి, హేమంత్ రెడ్డి, రామస్వామి,సత్యం, ఆనంద్ గౌడ్, శర్ఫుద్దీన్,శశిధర్ శాస్త్రి, సురేష్, మహేష్, శివ కుమార్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ కుమార్, కృష్ణ, శైలజ, మల్లేష్ ,మూర్తి, దేవేందర్, కృష్ణమా చారి, శ్రీకాంత్ యాదవ్, వెంకటేశ్వర్ రావు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## బిల్లుపాడు గ్రామపంచాయతీ సిసి రోడ్లు పరిశీలన గ్రామ సెక్రెటరీ పద్మ

తల్లాడ అక్టోబర్ 22 (నిజం చెప్తాం) ఈరోజు బిల్లుపాడు గ్రామంలో సిసి రోడ్లు పరిశీలన చేస్తున్నటువంటి పంచాయతీ సిబ్బంది బిల్లుపాడు గ్రామపంచాయతీలో సీసీ రోడ్లకు మార్జిన్ లేకుండా సిసి రోడ్లకు ఆనుకొని ఇంటి ఓనర్లు అడుగుతున్న కాంక్రీట్ చేయడం వల్ల రోడ్లపై వెళ్లే వాహనాలు మార్జిన్ లేక స్కిడ్ డై పడిపోతున్నారు అదేవిధంగా వర్షాలు కురిసినప్పుడు వర్షపు నీరు పోవడానికి డ్రైనేజీలు ఉన్న డ్రైనేజీలు మూసివేస్తున్నారు అలా మూసి వేయడం వల్ల నీరు నిల్వ ఉండి దోమలు ఏర్పడటం వల్ల డెంగ్యూ మలేరియా టైఫాయిడ్ తదితర వ్యాధులకు గురి అవుతున్నారు అందుకని బిల్లుపాడు గ్రామపంచాయతీ సిబ్బంది సిసి రోడ్లకు ఎవరైతే మార్జిన్ లేకోకుండా వాళ్ళ ఇష్టానుసారంగా హైట్ కాంక్రీట్ చేసిన వాళ్ళని మరియు డ్రైనేజీ కూర్చుని వాళ్ళని తప్పనిసరిగా తీయాలని తీస్తూ అదేవిధంగా వెంకటగిరి అడ్డరోడ్ నుండి కల్లూరు వెళ్లే ఆర్ అండ్ బి రోడ్డు కూడా ఇదే



పరిస్థితి పోరాటం వల్ల వాహనాలు తప్పుకోలేని పరిస్థితి వస్తుంది అందుచేత రోడ్లకు మార్జిన్ లేకుండా చేసినవారిని తప్పకుండా ఖండిస్తామని చెబుతూ మార్జిన్ తీపిస్తున్న బిల్లుపాడు పంచాయతీ సిబ్బంది

## బిఆర్ఎస్ పార్టీ నాయకులు సమావేశం

కుత్బుల్లాపూర్ 22 (నిజం చెబుతాం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ గండిమైసమ్మలోని జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటిఆర్ ఆదేశాల మేరకు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమెల్సీ శంభీపూర్ రాజు , ఏమ్మెల్యే కేపీ వివేకానంద్ , బీఆర్ఎస్వి రాష్ట్ర అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ సూచనల మేరకు ఈరోజు బీఆర్ఎస్వీ నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత, బీఆర్ఎస్వి మాజీ ప్రధాన కార్యదర్శి శంభీపూర్ క్రిష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అనేది తెలంగాణ ప్రజల గొంతుక అని తెలంగాణ కోసమే టీఆర్ఎస్ ఆవిర్భవించిందని, ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించిన ఏకైక పార్టీ అని కొనియాడారు. స్థానిక ప్రజా ప్రతినిధులు సహకారంతో నూతన కమిటీలను ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న రోజుల్లో మంచి భవిష్యత్ ఉంటుందని, ఎంతో మంది విద్యార్థులను ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎంపీలు, కార్పొరేషన్ చైర్మన్లుగా తీర్చిదిద్దిన పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. ఆనాడు ఉద్యమ సమయంలో ఎలాగైతే అన్ని వర్గాల ప్రజలు కలసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామో అదే తరహా రాష్ట్ర మొత్తం మరో మారు కెసిఆర్ను ముఖ్యమంత్రిగా చూసేందుకు పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్వి నియోజకవర్గ ప్రెసిడెంట్ అఖిల్, వైస్ ప్రెసిడెంట్ ప్రవీణ్ నాయక్, సందీప్, దినేష్, కిరణ్, రతన్, రాజు యాదవ్, సందీప్, మోసిన్, రోషన్, తదితరులు పాల్గొన్నారు.

## చీరలు అవే... స్టికరింగ్ మార్పు

### - బతుకమ్మ చీరలు పంపిణీ..

చర్ల అక్టబర్ 23 (నిజంన్యూస్) గత ప్రభుత్వం మహిళలకు దసరా కానుకగా కాటన్ చీరలు అందజేస్తామని సింపుల్ గా సిల్క్ చీరలు పంపిణీ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం దసరా కానుకదా అవే చీరలు స్టిక్కరింగ్ మార్పుతో మహిళలకు పంపిణీ చేస్తున్నారు మండలానికి 8250 చీరలు వచ్చినట్లు తహసిల్దార్ ఎం శ్రీనివాస్ తెలిపారు. దేవరపల్లి పంచాయతీలో మంగళవారం పంపిణీ చేసారు. ప్రభుత్వం మారినా చీరలు మాత్రం అవే అంటూ మహిళలు పెదవి విరుస్తున్నారు



## రాజమండ్రి అన్నపూర్ణమ్మ అంతిమయాత్రలో పాల్గొన్న భద్రాద్రి జిల్లా నాయకులు

**- తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం.**

**- పార్థివ దేహం పై పూలదండ వేసి ఘనంగా నివాళులర్పించిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.జిల్లాఅధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ.రాంబాబు చిటికెన.ముసలయ్య.**



భద్రాచలం అక్టోబర్ 23 ( నిజం చెబుతాం న్యూస్ )ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:భద్రాద్రి పట్టణ రజక వృత్తి దారుల సంఘం పట్టణ ఇంచార్జ్ రాజమండ్రి.వెంకటేశ్వర్లు అన్నగారైన సన్యాసిరావు సీనియర్ రజక సంఘం నాయకులు భార్య అన్నపూర్ణమ్మ అనారోగ్యంతో పరమపదించారు. ఈ విషయం తెలుసుకున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముదిగొండ. రాంబాబు చిటికెన. ముసలయ్య హత్యక్రియలో పాల్గొని సన్యాసిరావు భార్య అన్నపూర్ణమ్మ కి పూలదండ ఏసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రాచల పట్టణ కమిటీ మరియు జిల్లా కమిటీ సభ్యులైన లక్ష్మణ్ బూర్గంపాడు ఇంచార్జ్ పోతురాజు, రాజమండ్రి రాంబాబు, రామకృష్ణ సంధ్య, ఏదుల. శ్రీను, సాంబశివరావు,వెంకన్న ,రాజమండ్రి శ్రీను తదితరులు పాల్గొన్నారులు.

## మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో



శేరిలింగంపల్లి, అక్టోబర్ 22 ( నిజం చెపుతాం ) : - మియాపూర్ నుండి ఇస్నాపూర్ వరకు మెట్రో నిర్మాణంలో భాగంగా నాగపూర్ నమూనా ప్రకారం మెట్రో మార్గం మరియు ఫ్లై ఓవర్ ను ఒకే పిల్లర్ మీదుగా వచ్చే విధంగా నూతనంగా నిర్మాణం చేపట్టి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అసెంబ్లీ ప్రాంగణంలో మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ని మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు తో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించిన పి ఏ సి చైర్మన్ ఆరెకపూడి గాంధీ.

# సఖీజాతీయమహిళామండలిఆధ్వర్యంలో నవంబర్ 12న కార్తీక మాస వనభోజనాలు



## - నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ

భద్రాచలం అక్టోబర్ 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా:కార్తీక మాసంలో వనభోజనాలు నవంబర్ 12న చేయాలని సఖీజాతీయమహిళామండలిసోదరీమణులునిర్ణయించడంజరిగినదికార్తీకమాసం వనభోజనాలు మంచి సంస్కృతికి ఆచారాలకు సంప్రదాయాలకు నిదర్శనమని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారుపచ్చని పంట పొలాలు,ప్రకృతి నడుమ,మంచి వాతావరణంలో,కుల,మత వర్గ ద్వేషాలు లేకుండా అన్ని కులాలు సంతోషముతో జరుపుకునే పండగే కార్తీక వనభోజనాలు కార్తీక మాస వనభోజనాలు ప్రతి ఇంటా ఆనందాన్ని సంతోషాన్ని కలగజేస్తాయి ప్రతిమహిళ,ప్రతికుటుంబం,సమాజంలోని విభిన్న కుల మతాలు కలిసి ఒక్కటిగా ఒక సమూహాముగా జరుపుకునే అద్భుతమైన, ఆలాధకరమైన పండుగ కార్తీక వనభోజనాలు అని పౌండరన్ చైర్మన్ నరాలు సత్యనారాయణ తెలియజేశారుఈ కార్యక్రమంలో నేషనల్ కో చైర్ పర్సన్ అనికా గౌరి, నేషనల్ ట్రెజరర్ రాయలసంధ్య, నేషనల్ కోఆర్డినేటర్ దిరిశాల ఉమా, నేషనల్ కో కన్వీనర్స్ షేక్ సోనీ, గంగుల శ్రీదేవి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమ, నేషనల్ జాయింట్ సెక్రటరీ ఊటుకూరు సింధు, నేషనల్ కమిటీ మెంబర్స్ రాజ్యలక్ష్మి, కల్వకుంట్ల శాంతి, సుబ్బకోటి రేణుక, నేషనల్ సెక్రటరీ సిహెచ్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పిల్లల అభ్యున్నతికి అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ ఏర్పాటు

## - నాణ్యమైన విద్యను అందించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం శ్రీకారం
## - హర్షం వ్యక్తం చేసిన 2వ వార్డు ఇన్చార్జ్ కాంగ్రెస్ యువ నాయకులు ముంత బాల్ రాజు యాదవ్



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 22 (నిజం న్యూస్): తెలంగాణలో సిఎం రేవంత్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ స్థాపనకు ఉత్తర్వులు జారీ చేయడం పట్ల కొత్తకోట మున్సిపల్ పట్టణ కాంగ్రెస్ యువ నాయకులు 2వ వార్డు ఇంచార్జ్ ముంత బాల్ రాజు యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు.. పోలీసుల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ స్థాపనకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం హర్షించదగ్గ విషయంగా పేర్కొన్నారు. రాష్ట్రంలోని పోలీసు అమరవీరులతో పిల్లలతో పాటు, ప్రస్తుతం విధుల్లో ఉన్న పోలీసులు, ఇతర యూనిఫాం సర్వీస్ డిపార్ట్మెంట్‌లకు చెందిన సిబ్బంది పిల్లలకు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన చదువును అందించేలా పాఠశాలను సిద్ధం చేయనున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం మేరకు రాష్ట్ర హోంశాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ రవి గుప్త సోమవారం జీవో జారీ చేశారని తెలిపారు. అయితే ఈ యంగ్ ఇండియా పోలీస్ స్కూల్ భవనాన్ని నిర్మించేందుకు రంగారెడ్డి జిల్లా మంచిరేవులలో స్థలాన్ని కూడా కేటాయించి సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన కూడా చేసినట్లు పేర్కొన్నారు. ఏదేమైనా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రాష్ట్ర ప్రజలకు మంచి జరుగుతుందనే నమ్మకాన్ని నిలబెట్టుకున్నారన్నారు.

# రాష్ట్రంలో మత్స్య కార్మికుల అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి కృషి

## - నియోజకవర్గంలోని ఉచిత చేప పిల్లల పంపిణీలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి

దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 22 (నిజం న్యూస్) మత్స్య కార్మికుల కుటుంబాలు ఆర్థిక అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని దేవరకద్ర శాసనసభ్యులు జి మధుసూదన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉచిత చేపల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జిఎంఆర్ తోపాటు మత్స్యశాఖ అధికారులు పాల్గొని భూత్పూర్ మండల పరిధిలోని మదిగట్ల ,పాత మొల్గర గ్రామలోని చెరువుల్లో చేపల సీడును వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ మాట్లాడుతూ మత్స్యశాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని చెరువులలో ఉచిత చేపలు వదిలేందుకు సీడ్ సిద్ధంగా ఉందని మత్స్య కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గతం ప్రభుత్వంలో మత్స్యకారులు చేప పిల్లలు ఇవ్వండని మొరపెట్టుకున్న స్పందించింది లేదని.. నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో అడగకముందే చేప పిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టామని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర కాంగ్రెస్ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి తో పాటు , మత్స్య పారిశ్రామిక శాఖ అధికారులు , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మత్స్య ఆర్మీకులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ జడ్జికి ఘన వీడ్కోలు... మరో జడ్జికి ఘన స్వాగతం



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్22 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కోర్టు కాంప్లెక్స్ లో మంగళవారం బదిలీ అయిన జడ్జికి న్యాయవాదులు ఘనంగా వీడ్కోలు పలికి బదిలీపై ఇక్కడికి వచ్చిన జడ్జికి ఘన స్వాగతం పలికారు.నారాయణపేట సీనియర్ సివిల్ జడ్జి జి.శ్రీనివాస్ నిర్మల్ కోర్టుకు బదిలీ అయ్యారు.ఆయనను బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శాలువాలు,పూల మాలలతో ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు.అలాగే సీనియర్ సివిల్ జడ్జి గా ఇక్కడికి వచ్చిన వింధ్యానాయక్ ను సన్మానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో జడ్జి జాకియా సుల్తానా, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు దామోదర్ గౌడ్, ఉపాధ్యక్షుడు నందు నామా జీ,ప్రధాన కార్యదర్శి చెన్నారెడ్డి,కార్యదర్శి భీంరెడ్డి,సీనియర్ న్యాయవాదులు మనోహర్ రెడ్డి.డి.వెంకట్ రెడ్డి,న్యాయవాదులు పి.పి.ఆకుల బాలప్ప, సలీం, నారాయణ,సతీష్ గౌడ్,నర్సింహులు,కూర్మన్న, నాగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమానికి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## - ధాన్యం కొనుగోలలో మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు
## - ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతుల ఖాతాలో డబ్బులు జమ
## - నియోజకవర్గంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



దేవరకద్ర/కొత్తకోట అక్టోబర్ 22 (నిజం న్యూస్) దళారుల చేతుల్లో రైతులు మోసపోకుండా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను దేవరకద్ర నియోజకవర్గం భూత్పూర్ మండల పరిధిలోని పాత మొల్గర గ్రామంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రి పకడ్బందీగా తూకాల్లో మోసాలకు తావు లేకుండా చూడాలనీ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమఅవుతాయని అన్నారు. ధాన్యం సేకరణ గతంలో రైతులు పంటను కల్లలలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారిని.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఈ సీజన్ నుండి సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు. గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాలుకు రూ, 2320/- సాధారణ రకానికి 2300/- మద్దతు ధర ప్రకటించిందని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కొనుగోళ్లపై తరుగు పేరిట ఐదు నుండి ఆరు కిలోలు ధాన్యం దోచుకుందని విమర్శించారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు వాటిల్లకుండా అన్ని సదుపాయాలు కల్పించామని.. ఒకవేళ ఎక్కడైనా రైతులకు ఇబ్బందులు ఏర్పడిన బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి , కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు , రైతులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మోడెం వంశీని,అభినందించిన ఐటిడిఏపిఓబి రాహుల్



భద్రాచలం అక్టోబర్ 22 (నిజం చెబుతాం న్యూస్) ప్రతినిధి సాంబశివరావు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ క్రీడాకారుడు మోడెం వంశీ ఇంటర్నేషనల్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో తెలంగాణ తరుపున ఇండియాకు బంగారు పతకాలు తీసుకువచ్చి దేశం యొక్క కీర్తి ప్రతిష్టలు పెంచడం జరిగింది. అనునిత్యం వంశీ వెనక ఉండి, వంశీ విజయానికి కారణమైన భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ని కూడా ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ బి రాహుల్ ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. అంతేకాకుండా వంశి అంతర్జాతీయ స్థాయి పోటీలలో పాల్గొనటానికి రాను పోను ఖర్చులకు కాను, మరియు ఇతర ఖర్చులకు గాను, పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులైన భోగాల శ్రీనివాస్ రెడ్డి, జివి రామిరెడ్డి, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, మహంతి వెంకటకృష్ణాజి, వాళ్ళ సహాయంతో అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకాలను సాధించటం లో అసోసియేషన్ సభ్యులను యొక్క కృషిని కూడా అభినందించడం జరిగింది.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ,ఐటీడీఏ పిఓ బి రాహుల్ మొదటి నుంచి వంశీ మీద నమ్మకం ఉంచి,తన అభిమానాన్ని చూపిస్తూనే ఆర్థిక సహాయం అందించే విషయంలో ముందుండి వంశి విజయానికి కారణమయ్యారని అనటంలో ఎటువంటి సందేహం లేదని అసోసియేషన్ సభ్యులందరూ కూడా భద్రాచలం ఐ టి డి ఏ పీ ఓ రాహుల్ కి కృతజ్ఞతలు తెలపడం జరిగింది.ఏపీఓ జనరల్ డేవిడ్ రాజ్ మాట్లాడుతూ,ఐటీడీఏ ద్వారా చాలా మందికి సాయం చేసాము కాని,తీసుకున్న సాయానికి వంద శాతం న్యాయం చేసి,అంతర్జాతీయ స్థాయిలో పతకాలు తీసుకుని వచ్చిన మోడెం వంశీ మొదటి స్థానం లో ఉంటాడు అని ప్రశంసించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ జివి రామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, కోశాధికారి మహంతి వెంకట కృష్ణాజి మరియు ఏపీవో జనరల్ డేవిడ్ రాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# కోవెల నాయక్ అంత్యక్రియలలో పాల్గొన్న మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి



మహేశ్వరం, అక్టోబర్ 22, నిజం న్యూస్ ప్రతినిధి: మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మంగళవారం రామచంద్రగూడా లో అంత్యక్రియలలో పాల్గొన్నారు. టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్ మామ కోవెల నాయక్ అనారోగ్యంతో మృతి చెందడంతో విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి రామచంద్రగూడలోని కోవెల నాయక్ నివాసంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించారు. మాజీ సర్పంచ్ సివి రాజు నాయక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంకు చైర్మన్ మంచే పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు హనుమ గళ్ళ చంద్రయ్య, సీనియర్ నాయకులు కరోల్ల చంద్రయ్య ముదిరాజ్, మాజీ సర్పంచులు మెగావత్ రాజు నాయక్, మోతిలాల్ నాయక్ ,మంత్రి రాజేష్, దేవ్లనాయక్, కృష్ణ యాదవ్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ డీఏలు ఇవ్వాలి



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( నిజం న్యూస్) పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఉద్యమ కార్యాచరణలో భాగంగా మంగళవారం జిల్లా వ్యాప్తంగా పాఠశాల స్థాయిలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జిల నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జిల్లా గౌరవ అధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు షేర్ కృష్ణారెడ్డి నరసింహమాట్లాడుతూఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేపట్టడం, నూతన నియమాకాలు వెంటనే పూర్తి చేయడం ఎంతో అభినందనీయమే కానీ ఉపాధ్యాయ ఉద్యోగులకు హక్కుగా రావలసిన డిఏలు, పిఆర్సిని గతంలో ఎన్నడూ లేని విధంగా జాప్యం చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. వెంటనే పెండింగ్ లో ఉన్న డిఏలు, పి ఆర్ సి ని ప్రకటించాలని డిమాండ్ చేశారు.రాబోయేకార్యాచరణలో ఉపాధ్యాయులు ఇంకా అధిక సంఖ్యలో పాల్గొని ఉపాధ్యాయుల గళాన్ని ప్రభుత్వానికి వినిపించాల్సిన అవసరం ఉందని తెలిపారు. అప్పుడే ప్రభుత్వం తమ సమస్యల పరిష్కారానికి ముందడుగు వేస్తుందని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలలప్రధానోపాధ్యాయులుతపస్ నాయకులు గుంపు బాలరాజ్, నర్సప్ప, జిల్లా బాధ్యులు, అన్ని మండలాల గౌరవ అధ్యక్ష, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోపాటు సంస్కారం నేర్పిన ఉపాధ్యాయులు



## - వసంత రావు రేగర్ల ప్రసాద్
## - బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు.

నిజం చెబుతాం న్యూస్ అక్టోబర్ 21 తిరుమలాయపాలెం,,తిరుమలాయపాలెం మండలం బచ్చోడు ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరి ఉపాధ్యాయులకు ప్రపంచ ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కింది.హైదారాబాద్ బిర్లా ఆడిటోరియంలో నిన్న రాత్రి సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో శారదా ఎడ్యుకేషనల్ సొసైటి చెర్మెన్ డాక్టర్ కమల మనోహర్, స్కై లైఫ్ ఫౌండేషన్ చైర్మన్ నరేందర్ స్వామి ల చేతులమీదుగా ఇద్దరు ఉపాధ్యాయులుఅవార్డును అందుకున్నారు. అవార్డు రావడం పట్ల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులు గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్ ఇద్దరు విద్యార్థులను ప్రోత్సహించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకత ఆలోచనలు వెలికి తీసి వారు ఉన్నత స్థానానికి ఎదిగేలా సిద్ధం చేశారు. పాఠశాల సమయంలోనే కాకుండా అదనపు సమయంలో కూడా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులలో నైపుణ్యాలు విలువలను సామర్థ్యాలను పెంపొందించేందుకు విశేష కృషి చేశారు.గుంతేటి వసంతరావు, రేగల్ల ప్రసాద్లాంటి నిస్వార్థ సేవకులకు రాష్ట్ర స్థాయి రాష్ట్రస్థాయి టీచర్ ఎక్సలెన్సీ అవార్డు దక్కడం పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది. వారికి మరెన్నో అవార్డులు కూడా రావాలని విద్యార్థులు వారి యొక్క తల్లిదండ్రులు, మిత్రులు ఆకాంక్షిస్తున్నారు.

# పటిష్టమైన శాంతిభద్రతల తోనే అభివృద్ధి సాధ్యం

## - జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్.
## - అమరుల త్యాగాలు, ఆశయాల సాధన దిశగా ముందుకు సాగాలి.
## - శాంతియుత సమాజమే పోలీసుల లక్ష్యం.



నారాయణపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 22 ( నిజం న్యూస్)విధి నిర్వహణలో, దేశ రక్షణ కోసం ప్రాణాలు కోల్పోయిన పోలీస్ అమరవీరుల సంస్మరణ (పోలీస్ ఫ్లాగ్ డే) ను జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో ఘనంగా నిర్వహించారు. సోమవారం పోలీసు పరేడ్ గ్రౌండ్లో నీ అమరవీరుల స్తూపం వద్ద జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్, ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల, పోలీస్ అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులతో కలిసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూశాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా సంఘవిద్రోహశక్తులచే పోరాడి చనిపోయిన పోలీస్ పోలీసు అమరుల త్యాగం భావితరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సంరక్షణ కోసం పోలీస్ వ్యవస్థ నిరంతరం 24ి7 పనిచేస్తుందని, శాంతిభద్రతల పరిరక్షణ తో పాటు దేశ అంతర్గత భద్రత ప్రజల రక్షణ, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ ఇలా ప్రతి సందర్భాల్లోనూ పోలీస్ వ్యవస్థ చాలా కీలకంగా పని చేస్తుందన్నారు. శాంతిభద్రతలు పటిష్టంగా ఉన్నప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, మన రాష్ట్రం ఇంత అభివృద్ధి చెందడానికి పోలీస్ వ్యవస్థ పటిష్టంగా ఉందని తెలిపారు. అమరులైన పోలీసులకు, వారి కుటుంబాలకు ఎలాంటి అవసరాలు ఉన్న జిల్లా కలెక్టర్ కార్యాలయం నుండి పూర్తి సహకారం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అమరులైన పోలీసులకు ప్రత్యేకంగా ఈరోజు నివాళులర్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాఎస్పీ యోగేష్ గౌతమ్ మాట్లాడుతూ పోలీస్ అమరవీరుల సంస్మరణ దినోత్సవం సందర్భంగా అమరులైన పోలీసులకు ఈరోజు శ్రద్ధాంజలి ఘటించడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచమంతా నిద్రలో ఉంటే పోలీసు మేల్కొని, శాంతిభద్రతల పరిరక్షణ నిమిత్తం నిరంతరం కాపలా కాస్తుంటారాని ఎండ, వాన, పగలు, రాత్రి అనే తేడా లేకుండా కుటుంబంతో కలిసి జరుపుకునే పండగల్ని కూడా త్యజించి, ప్రజల కోసం శాంతి భద్రతల పరిరక్షణలో ప్రాణాలని సైతం పణంగా పెట్టి ప్రజల కోసం సంఘ విద్రోహశక్తులచే పోరాడి వీర మరణం పొందిన పోలీసులు చేసిన త్యాగానికి సానుభూతి, గౌరవం చూపించడం మనందరి బాధ్యత అని తెలిపారు. 1959 అక్టోబర్ 21న లడఖ్ సరిహద్దులో కాపలాగా ఉన్న పదిమంది సిఆర్పిఎఫ్ జవాన్లు చైనా సైన్యంతో వీరోచితంగా పోరాడి ప్రాణాలర్పించడం జరిగింది అప్పటినుంచి దేశవ్యాప్తంగా విధి నిర్వహణలో అసువులు బాసిన పోలీసులను స్మరించుకుంటూ ప్రతి ఏడాది అక్టోబర్ 21న పోలీసు అమరవీరుల సంస్మరణ దినముగా ప్రభుత్వం నిర్వహిస్తుందని చెప్పారు. పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంటే అభివృద్ధి ప్రతి ఒక్కరికి చేరుతుంది అనడానికి మన రాష్ట్రమే నిదర్శనమని అన్నారు. అమర వీరులు అయిన పోలీసుల యొక్క త్యాగాలను గుర్తు చేసుకుంటూ అక్టోబర్ 21 నుండి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి అయిన అక్టోబర్ 31వ తేదీ జాతీయ ఐక్యత దినోత్సవం వరకు వివిధ రకాల కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎస్పీ తెలిపారు.ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా తీవ్రవాదులు, సంఘ విద్రోహక శక్తుల్లో 214 మంది పోలీసులు అమరులయ్యరని తెలిపారు. జిల్లాలో అంతర్గత భద్రత పరిరక్షణ విధుల్లో కానిస్టేబుల్ రాజారెడ్డి 2005 సంవత్సరంలో వీర మరణం పొందారని వారి కుటుంబ సభ్యులకు పోలీసులు అండగా ఉంటారని తెలిపారు. పోలీస్ ల త్యాగనిరతిని నిరంతరం మననం చేసుకోవాల్సిన అవసరం ఉన్నదని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.ఇట్టి కార్యక్రమానికి అమరులైన కుటుంబాలకు సంబందించిన కుటుంబ సభ్యులు హాజరై నివాళులు అర్పించారు. కలెక్టర్, ఎస్పిలు అమరులైన వారి కుటుంబాల సభ్యులతో మాట్లాడి వారి కుటుంబ పరిస్థితులు వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తాం అని తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందించారు. అనంతరం జిల్లా పోలీసులు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం నుండి సావర్కర్ చౌరస్తా మీదుగా సత్యనారాయణ చౌరస్తా నుండి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం వరకు జోహార్ పోలీస్ అమరవీరులకు జోహార్ జోహార్ అంటూ వారికి నివాళులర్పిస్తూ జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు.కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమ నరుల, అదనపు ఎస్పీ ఎండి. రియాజ్, డీఎస్పీ ఎన్ లింగయ్య, పరేడ్ కమాండర్ ఆర్ ఐ. నరసింహ, సిఐలు శివశంకర్, రామ్ లాల్, చంద్ర శేఖర్, దాశ్రు నాయక్, ఆర్టీవో మేఖ గాంధీ, డీఎంహెచ్వో. సౌభాగ్య లక్ష్మి, అమరుడైన పోలీస్ కానిస్టేబుల్ రాజారెడ్డి భార్య భాగ్యమ్మ, కొడుకు, ఎస్.ఐ లు వెంకటేశ్వర్లు, రామ్ లాల్, బాలరాజు, కృష్ణంరాజు, భాగ్యలక్ష్మి రెడ్డి, కుర్మయ్య, మురళి, రమేష్, సునిత, అశోక్ బాబు, ఆర్ముడు రిజర్వు పోలీస్ సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

